# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 26-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:340 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## వాజ్‌పేయికి ఘన నివాళులు

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతిసందర్భంగా గురువారం నాడు ఆయన స్మారక చిహ్నమైన 'సదైవ్ అటల్' వద్ద జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు


### రాష్ట్రీయ ప్రేరణ స్థల్ ప్రారంభించిన

# ప్రధాని మోడీ

### 25న ఇద్దరు మహనీయులు జన్మించారు

### రాష్ట్రీయ ప్రేరణ స్థల్ లో 65 అడుగుల ఎత్తైన విగ్రహాలు

- ఈ స్మారక చిహ్నం భారతదేశాన్ని ఆత్మగౌరవం, ఐక్యత, సేవ వైపు నడిపించిన ఒక దార్శనికతకు ప్రతీక
- భారత మాత విగ్రహానికి నివాళులర్పించిన ప్రధాని మోదీ
- భారత ఏకత్వానికి వాజ్ పేయిూ, మదన్ మోహన్ మాలవీయ కృషి చేశారు
- ప్రజల ప్రతి అడుగు జాతి నిర్మాణం దిశగా ఉండాలనే సందేశం
- నేతల విగ్రహాలు ఎంత ఎత్తు ఉన్నాయో.. వాటి వల్ల కలిగే ప్రేరణ అంత కంటే గొప్పది



**న్యూఢీల్లీ,డిసెంబర్25,(నిజం చెపుతాం)**

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి( జీవితం, వారసత్వం, ఆదర్శాలను గౌరవించేందుకు అంకితం చేయబడిన ఒక ప్రధాన జాతీయ స్మారక సముదాయమైన రాష్ట్రీయ ప్రేరణ స్థల్‌ను ప్రారంభించారు. ఈ స్మారక చిహ్నం భారతదేశాన్ని ఆత్మగౌరవం, ఐక్యత, సేవ వైపు నడిపించిన ఒక దార్శనికతకు ప్రతీకన్నారు. ఈ ప్రారంభోత్సవం మాజీ ప్రధాని 101వ జయంతిని పురస్కరించుకుని జరిగింది. భారత మాత విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోదీ( నివాళులర్పించారురాష్ట్ర ప్రేరణ స్థల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. శ్యామాప్రసాద్, దీన్ దయాల్, వాజ్ పేయిూ విగ్రహాలు గొప్ప స్ఫూర్తి ఇస్తాయన్నారు. డిసెంబర్ 25 ఇద్దరు మహనీయులు జన్మించారని ప్రధాని మోదీ సూచించారు. భారత ఏకత్వానికి వాజ్ పేయిూ, మదన్ మోహన్ మాలవీయ కృషి చేశారని తెలిపారు. ప్రేరణస్థల్.. ప్రజల ప్రతి అడుగు జాతి నిర్మాణం దిశగా ఉండాలనే సందేశం ఇస్తోందన్నారు.



### బంగ్లాదేశ్‌లో తారిఖ్ రెహమాన్

# తొలి ప్రసంగం

- హాదీ ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నాడన్న తారిఖ్ రెహమాన్
- అతడి కల కోసం తమ పార్టీ పని చేస్తుందన్న తారిఖ్
- మెరుగైన బంగ్లాదేశ్ నిర్మాణానికి తన వద్ద ప్రణాళిక ఉందని వెల్లడి
- షేక్ హసీనా పాలనపై విమర్శలు

**డిసెంబర్25,(నిజం చెపుతాం)**

ఇటీవల హత్యకు గురైన విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నాడని, అతడి కల కోసం తమ పార్టీ కృషి చేస్తుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ యాక్టింగ్ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ పేర్కొన్నారు. హాదీ ఇటీవల సింగపూర్‌లో చికిత్స పొందుతూ మరణించిన సంగతి విదితమే. ఆ తరువాత బంగ్లాదేశ్‌లో ఆందోళనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. హింస, నిరసనలతో అస్థిరంగా ఉన్న బంగ్లాదేశ్‌కు తారిఖ్ 17 సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చారు. బంగ్లాదేశ్‌కు చేరుకున్న అనంతరం పార్టీ మద్దతుదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మెరుగైన బంగ్లాదేశ్‌ను నిర్మించేందుకు తన వద్ద ఒక ప్రణాళిక ఉందని తెలిపారు. ఆ ప్రణాళికను అందరూ కలిసికట్టుగా నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. 1971లో ఒకసారి, 2024లో మరోసారి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని ఆయన అన్నారు.



### కర్నాటకలో

## పెను విషాదం

- లారీ-బస్సు ఢీ.. మంటల్లో చిక్కుకుని 13 మంది సజీవ దహనం
- ఈ తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఘటన
- సుమారు 30 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి గోకర్ణకు వెళ్తున్న బస్సు

**డిసెంబర్25,(నిజం చెపుతాం)**

కర్నాటక ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళు_న్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిబూడిదవగా.. ప్రాథమిక సమాచారం ప్రకారం 13 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు తెలుస్తోంది.



### ఏపీలో భారీ

## బొగ్గు నిక్షేపాలు

- ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి అవకాశం
- దేశ బొగ్గు ఉత్పత్తి చిత్రపటంలోకి చేరనున్న ఏపీ
- ఏలూరు జిల్లా రేచర్ల బ్లాక్‌లో త్వరలో బొగ్గు తవ్వకాలు

ఏపీ త్వరలో దేశ బొగ్గు ఉత్పత్తి చిత్రపటంలో స్థానం సంపాదించనుంది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం పరిధిలోని రేచర్ల బ్లాకులో బొగ్గు తవ్వకాలు ప్రారంభించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ బ్లాకులో బొగ్గు వెలికితీత, గ్యాసిఫికేషన్ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు హైదరాబాద్‌కు చెందిన యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి.

### విద్యార్థుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయకపోతే

# ఉద్యమాలు తప్పవు

- రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?
- అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేక పోతున్నారన్న హరీశ్ రావు
- ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు




**హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం)**

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులను కలిసిన హరీశ్ రావు, వారి సమస్యలు తెలుసుకున్నారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని హరీశ్ గుర్తు చేశారు. ప్రభుత్వం కమీషన్లకే ప్రాధాన్యం ఇస్తోందని, కమీషన్ లేని పనులను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆరోపించారు. "విద్యార్థులు కమీషన్లు ఇవ్వలేరు కాబట్టే వారి బిల్లులు చెల్లించడం లేదేమో" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

### కిలిమంజారో

# పర్వతంపై విషాదం..

- కిలిమంజారో పర్వతంపై కూలిన రెస్క్యూ హెలికాప్టర్
- అనారోగ్యానికి గురైన పర్యాటకులను రక్షించేందుకు వెళ్తుండగా ఘట
- మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులు, పైలట్, డాక్టర్, గైడ్



**డిసెంబర్25,(నిజం చెపుతాం)**

టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాటకులను రక్షించేందుకు వెళ్లిన హెలికాప్టర్ బరాఫు క్యాంప్ వద్ద కూలిపోయింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు టాంజానియా సివిల్ ఏవియేషన్ అథారిటీ ఇవాళ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన పర్యాటకులు, ఒక జింబాబ్వే పైలట్, ఒక టాంజానియా డాక్టర్, మరో స్థానిక పర్వత గైడ్ ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారుటాంజానియాకు చెందిన ఒక సంస్థకు చెందిన ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు కిలిమంజారో ప్రాంతీయ పోలీస్ కమాండర్ సైమన్ మైగ్వా తెలిపారు.



### ఆరోగ్య శాఖ

## కీలక ఒప్పందం

- గిరిజన ప్రాంతాలకు డ్రోన్‌ల ద్వారా మందుల సరఫరా
- ఏపీ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖతో రెడ్‌వింగ్ సంస్థతో ఒప్పందం
- పాడేరు నుంచి జనవరి నెలాఖరులో ప్రారంభంకానున్న డ్రోన్ సేవలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా ఔషధాలు, బ్లడ్ యూనిట్లు చేరవేయడంతో పాటు అక్కడి నుంచి రక్తం, మల, మూత్ర నమూనాలను వైద్య పరీక్షల కోసం సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### ముడుపుల కోసం తెలంగాణను

# తాకట్టు పెట్టారు

- కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల గురించి మాట్లాడుతున్నారన్న సంజయ్
- జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి
- కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్

**హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం)**




కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు.

### పుణే ఎన్నికల్లో

# ఆశ్చర్యపరుస్తున్న హామీలు

- జనవరి 15న పుణే మున్సిపల్ ఎన్నికలు
- ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలు ప్రకటిస్తున్న అభ్యర్థులు
- కొందరు అభ్యర్థులు కొన్ని గజాల భూమిని కూడా ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం



**డిసెంబర్25,(నిజం చెపుతాం)**

సాధారణంగా ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రకాల హామీలు ఇస్తుంటారు. అయితే, పుణే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు ఇస్తున్న హామీలు మాత్రం ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. పుణే మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువు ఉండటంతో అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు పలువురు ఖరీదైన కానుకలు, ఉచితాలను ప్రకటిస్తున్నారు. కొందరు అభ్యర్థులు పట్టుచీరలు, బైక్[illegible]లు, లగ్జరీ కార్లు, బంగారు ఆభరణాలు, విదేశీ ట్రిప్పులు వంటి ఆఫర్లు ఇస్తున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి

# ఇండోర్ స్టేడియం పునప్రారంభించాలి

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేత**

ఇచ్చోడ డిసెంబర్ 25(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనం పక్కన నిరుపయోగంగా ఉన్న ఇండోర్ స్టేడియంను తిరిగి ప్రారంభించాలని గురువారం ఇచ్చోడ మండల వాసులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతిపత్రం అందజేశారు. నిరుపయోగంలో ఉన్న స్టేడియంను చెడు కార్యక్రమాలకు వాడుతున్నారని, దానికి ఉపయోగంలోకి తీసుకువస్తే యువకులకు మేలు జరుగుతుందని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గతంలోనే అధికారులతో మాట్లాడటం జరిగిందని స్టేడియం అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, రాకొండి గంగాధర్, సంతోష్,విష్ణు, వినోద్ ,తదితరులు ఉన్నారు.

# సీఎం పదవికి మచ్చ తెస్తున్న రేవంత్ రెడ్డి ప్రవర్తన

**- కేటీఆర్ పై చేసిన అనుచిత వాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి**
**- జాన్సన్ నాయక్**



జన్నారం,డిసెంబర్ 25,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది రాష్ట్రాన్ని బాధ్యతగా పాలించేందుకు తప్ప,అసభ్య పదజాలంతో ప్రతిపక్ష నేతలను దూషించేందుకు కాదని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ సంస్కారాన్ని పూర్తిగా మరిచి,వ్యక్తిగత స్థాయికి దిగజారి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అత్యంత దిగజారిన రాజకీయాలకు ఉదాహరణగా నిలుస్తాయని ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తి సీఎం హోదాలో ఉండటం తెలంగాణ ప్రజలకే అవమానమని తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే కానీ,అసభ్యతకు ఎలాంటి చోటు లేదని,ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సంయమనం పాటిస్తూ గౌరవంగా బాధ్యతగా మెలగాలని తన పాలనా వైఫల్యాలు బయటపడకుండా ఉండేందుకు,ప్రజా సమస్యలపై ప్రశ్నలు రాకుండా చేయాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ విధమైన చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ బలహీన పాలనకు నిదర్శనమని అన్నారు.కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా,గత పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన నాయకుడని తెలిపారు.అలాంటి నాయకుడిపై సీఎం ఈ రీతిలో మాట్లాడి వారి చౌకబారు రాజకీయాలు రుజువు చేసుకున్నారని సీఎం తన పదవికి తగిన గౌరవంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా భూక్య జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు.

# చిన్నారులతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ క్రిస్మస్ వేడుకలు

**- క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు**
**- ఏ మతాల వారైనా అందరూ కలసిమెలసి ఉండాలి**
**- వేరే వారి కష్టాన్ని తన కష్టంగా భావించిన ఏసుప్రభు**
**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

నెరడిగొండ డిసెంబర్ 25(నిజం చెపుతాం) : అదిలాబాద్ జిల్లా మండల కేంద్రంలోని చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే పాస్టర్, ఫాథర్ లు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన యేసు ప్రభువారి జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడం అభినందమియమని, వేరే వారి కష్టాలను



తన కష్టంగ భావించిన గొప్ప వ్యక్తి అని, భారతదేశ ప్రజా స్వామ్యంలో అన్ని కులాలకు సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. ఏ మతాలైన వారి సంప్రదాయాలు చేసుకుంటూనే అందరూ కలసిమెలసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వడూర్ సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచులు గులాబ్,

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

**- మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు**

ఆదిలాబాద్ డిసెంబర్ 25(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక విద్యా నగర్ కాలనిలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోస్తావ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు హాజరై ప్రారంభించారు.ముందుగా పార్టీ కార్యాలయం లో పార్టీ జెండాను ఆవిష్కరించి పూజది కార్యక్రమాలతో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సోయం బాపూరావు గారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం లేనందున కార్యకర్తలు ఎటు వెళ్లాలో తోచని పరిస్థితి ఉండేదాని కానీ ఇప్పుడు ఒక వేదిక ఏర్పాటు చెయ్యడం తో కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వచ్చి మాట్లాడే పరిస్థితి ఏర్పడిందన్నారు. పార్టీ కార్యాలయం ఉంటే పార్టీ విషయాలు బయటికి వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదిలాబాద్ వచ్చినప్పుడు పార్టీ కార్యాలయం ఉంటే వచ్చి పార్టీ స్థితిగతులు తెలుసుకునే వరన్నారు. మొన్న జరిగినసర్పంచ్ ఎన్నికల్లో బోథ్ ఆదిలాబాద్ నియోజకవర్గల్లో



అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందరన్నారు. వచ్చే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో అధిక సంఖ్యలో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని సూచించారు.కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఎమ్మెల్లే వెడ్మ బొజ్జు పటేల్, గ్రంథాలయ చేర్మెన్ మల్లెపూల నర్సయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత,సేద్మకి ఆనంద్ రావు, గీమ్మ సంతోష్, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆడే గజేందర్, దామోదర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా ఎస్సీ కాలనీ వీధిలైట్లు వెలిగించిన ఉప సర్పంచ్ బానోతు కొండ

బోనకల్,డిసెంబర్ 25 నిజం చెపుతాం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీలో పండుగ వాతావరణం నెలకొనేలా ఉప సర్పంచ్ బానోతు కొండ ప్రత్యేక చొరవతో వీధిలైట్లు వెలిగించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ రోజు ఎస్సీ కాలనీ చీకటితో ఉండడంతో చూడలేకపోయానని, కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలో నిధులు లేనప్పటికీ ప్రస్తుతానికి సొంత ఖర్చుతో ఎస్సీ కాలనీ లో వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు కొండా తెలిపారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండుగ అని ఆ పండుగ రోజే హరిజన కాలనీలో చీకట్లు కమ్ముకున్నాయని, అలా ఉండకూడదనే ఎస్సీ కాలనీ తో పాటు వారి జీవితాలలో కూడా వెలుగులు నింపాలనే సదుద్దేశంతో వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ... ప్రతి పండుగను అందరూ కలిసి ఆనందంగా జరుపుకునేలా తీసుకుంటున్న చొరవ అభినందనీయమని తెలిపారు. పండుగ వేళ గ్రామ అభివృద్ధితో పాటు ఐక్యతను పెంపొందించేలా చేపట్టిన ఈ




కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేసి బానోతు కొండకు కృతజ్ఞతలు తెలిపారు.

# గుడిహత్నూర్ మండల ఎస్ఐని సన్మానించిన బిఅర్ఎస్ నాయకులు

గుడిహత్నూర్ డిసెంబర్ 25 (నిజం చెపుతాం ప్రతినిధి)గుడిహత్నూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శ్రీకాంత్ ని, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు..ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో తమ పాత్రను విజయవంతం గా పూర్తి చేసి...శాంతి భద్రతల పరిరక్షణలో తమ విధిని పూర్తిగా నిర్వహించి..మండలాన్ని క్రమశిక్షణలో వ్యవహరిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్, ముత్నూర్ గ్రామ సర్పంచ్ జాదవ్ కరుణ భీంరావ్ నాయక్, సీనియర్ నాయకులు గోకుల్ ముండే, సుశీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నేరడిగొండలో మొదలైన శుభ్రత పనులు

**- పరిశీలిస్తున్న సాబ్లే కవితా - సంతోష్ సింగ్**

నేరడిగొండ డిసెంబర్ 25( నిజం చెపుతాం )నేరడిగొండ మండల కేంద్రంలోని 7వ వార్డు పరిధిలో గల మధుర నగర్ కాలనీలో మురికి కాలువల శుభ్రత పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక వార్డు సభ్యులు కవిత – సాబ్లే సంతోష్ సింగ్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది పిచ్చిమొక్కలు, డ్రైనేజీలో గల చెత్తను తొలగించడం జరిగింది. గత రెండున్నర సంవత్సరాల నుండి సరైన పర్యవేక్షణ లేకుండా, మురికి కాలువల నుండి దుర్గంధం వచ్చేదని, దోమల బెడదా ఎక్కువయ్యాయని, అధికారుల పాలనలో ఎవరూ కూడా పట్టించుకోలేదని, ప్రమాస్వీకారం చేసిన మూడు రోజుల్లోనే శుభ్రత పనులు మొదలు పెట్టడం పట్ల స్థానిక కాలానివాసులు



గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ– రవీందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపి, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మిట్టపల్లి గ్రామ పంచాయితి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య






నిజం చెబుతాం న్యూస్ ఇల్లందు రూరల్ తేదీ– 24– 12 – 2025 ఎమ్మెల్యే గారికి అపూర్వ స్వాగతం పలికిన నూతన సర్పంచ్ నాగార్జున్,గ్రామ ప్రజానికంకాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధిని గెలుపించిన గ్రామ ప్రజానికానికి హృదయ పూర్వక కృతజ్ఞలు–ఎమ్మెల్యే కనకయ్య మిట్టపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిదిగతంలో ఈ గ్రామాన్ని 20 ఏళ్ళు పరిపాలించి,ఎర్రజెండా పార్టీల వారు చేసిన అభివృద్ధి శూన్యంఈ ప్రాంత ప్రజలు మార్పుకోరి కాంగ్రెస్ పార్టీని బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధిని గెలుపించారు,ఈ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు కలిసి పనిచేద్ధాం,అభివృద్ధి చేసుకుందాంకాంగ్రెస్ పార్టీ గ్రామ ఎన్నికల ఇంచార్జ్ గా పనిచేసిన ఇల్లందు టౌన్ నాయకులు బోళ్ళ సూర్యం గారిని ఎమ్మెల్యే గారు సన్మానంనూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను ఎమ్మెల్యే గారు శాలువతో సత్కరణతెలంగాణ రాష్టంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఇల్లందు మండలం మిట్టపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన లిగుగులోత్ నాగార్జున్ గారి విజయోత్సవ సభలో పాల్గొని పాలకవర్గ సభ్యులను సన్మానించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియ చేసిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారువారి వెంట లిఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రాం మహేష్,మాజీ సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,దండుగుల శివ,సప్పిడి ప్రవిణ్,వెంకన్న,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు



# ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్(డి) పార్టీ ఖిల్లా

**- టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం డిసెంబర్ 25(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిద్దిపేట టిఆర్ఎస్(డి) జిల్లా అధ్యక్షులు చింతలభరత్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ చేరికలు టిఆర్ఎస్(డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు, టిఆర్ఎస్ (డి) పార్టీ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల జైపాల్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనంద్ బాబు,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద భారీ చేరికల కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ,హుస్నాబాద్ నియోజకవర్గంలో భరత్ రెడ్డి అధ్యక్షతన చేరికలు జరగడం చాలా ఆనందంగా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో అందరూ కష్టపడి పని చేయాలని, పార్టీలో కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అదేవిధంగా టిఆర్ఎస్ ( డి ) పార్టీలో పని చేసే వారికి పెద్దపీట వేస్తామని, పార్టీలో నిరంతరం కష్టపడే వారికి ఉన్నత పదవులు ఇస్తామని అదేవిధంగాఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో టిఆర్ఎస్ (డి) పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని, రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మునిసిపల్, కార్పొరేషన్, జిహెచ్ఎంసి ఎన్నికల్లో మా పార్టీ పోటీ చేస్తుందని తెలియజేశారు. జనవరి నెల టిఆర్ఎస్(డి) పార్టీలో 33 జిల్లాల నుండి భారీ చేరికలు జరుగుతున్నాయని రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరించబోతుందని, అధికారంలోకి రావడమే లక్ష్యంగా సామాజిక తెలంగాణ, బహుజన వాదంతో పనిచేస్తుందని తోడేడి శంకర్ గౌడ్ తెలియజేశారు.

# కొత్త మేడేపల్లి ని సందర్శించిన వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల

నిజం న్యూస్ డిసెంబర్ 25(వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ ఏనుకూరు మండలంలోని కొత్త మేడిపల్లి గ్రామాన్ని సందర్శించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల మదన్ లాల్ ఈరోజు ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఆ గ్రామంలో అనేకమైన సమస్యలు ఉండటం వలన ఆ గ్రామస్తులు మంజులకు వివరించడం జరిగింది అది తెలుసుకున్న మంజుల మదన్ లాల్ త్వరలోనే సోలార్ ప్యానల్స్ ఏర్పాటు



చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది గ్రామస్తులు రోడ్డు సదుపాయం లేదని వివరించగా దాన్ని కూడా త్వరలోనే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులు రోడ్డు సదుపాయం లేదని వివరించగా దాన్ని కూడా త్వరలోనే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంజుల మదనలాల్ వారికి మాట ఇవ్వడం జరిగింది


# చరిత్రను మార్చిన అగ్నిప్రళయం.. మనువాద కోటలు బద్దలైన రోజు డిసెంబర్ 25.డాక్టర్ భానుప్రసాద్..



భద్రాచలం డిసెంబర్ 25(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల స్వయం గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో మను స్మృతి పత్రాల దగ్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగిల శివ ప్రశాంత్, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు దామళ సత్యం, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్, బహుజన సంక్షేమ పరిషత్ వ్యవస్థాపకులు ఏవి రావు లు మాట్లాడుతూ..25 డిసెంబర్ 1927 న మహాద్ గడ్డపై విశ్వజ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, 'మనుస్మృతి'ని దహనం చేసి, వేల ఏళ్ల బానిసత్వపు సంకెళ్లను తెంచిన రోజు అని,అది కేవలం ఒక పుస్తక దహనం కాదు.అది అణచివేతపై ప్రకటించిన మహా యుద్ధం అని గుర్తు చేశారు.మనువాదం ఇంకా చావలేదని,మనువాదం రూపం మార్చుకుని రాజ్యాంగంపై దాడి చేస్తోందని అన్నారు. ఆనాడు బాబాసాహెబ్ రాజేసిన ఆ విప్లవాగ్ని నేడు ప్రతి గుండెలోనూ రగులుతోందని, మనువాదు లు మా ఆత్మగౌరవాన్ని తాకాలని చూస్తే ఆ అగ్నిలో భస్మం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్వయం గౌరవ ఉద్యమ వేదిక నాయకులు పుట్ట రవి, చెన్నం ప్రదీప్, పుల్లారావు, దిలీప్, సత్యనారాయణ, శివ,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పరశురామ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్య

భద్రాచలం డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు కన్నులపండుగగాకొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన గురువారం నాడు స్వామివారు.దశావతారాలలో ఒ క ట న ఎ ం శ ు రామ'అవతారంలోభక్తులకుదర్శనమిచ్చారుతెల్లవారుజాము నుంచే ఆలయంలో విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం స్వామివారిని పరశురాముడి రూపంలో ముస్తాబు చేసి, ప్రత్యేక వాహనంపై అధిష్టింపజేశారు. చేతిలో గొడ్డలి ధరించి, రౌద్రతేజస్సుతో వెలిగిపోతున్న స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు.విష్ణుమూర్తి ఆరవ.అవతారమైన.పరశురాముడి వేషధారణలో స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గిరి ప్రదక్షిణ మరియు ఉత్తర ద్వార దర్శనం కోసం ముస్తాబవుతున్న సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి




"జై శ్రీరామ్"నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు.అర్చకులు వేద మంత్రోచ్ఛారణల దుమ.స్వామివారికిధూపదీప.నైవేద్యాలు.సమర్పించారు.ముక్కోటిఏకాదశివేడుకలు.దగ్గరపడుతుండటంతో.భద్రాద్రిక్షేత్రం.భక్తులరద్దీతో.కిటకిటలాడుతోంది.స్వామివారిని వివిధఅవతారాల్లో.దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.రేపు స్వామివారు మరో విశిష్టఅవతారంలోభక్తులకుదర్శనమివ్వనున్నరు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం, మానసిక ధైర్యం అందేలా చూడాలని తెలిపారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా యుడైస్ (యు డి ఐ ఎస్ ఈ) సమాచారాన్ని ఆధారంగా చేసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్



తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మోరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపరింటెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు భోదలు సర్వమానవాళికి ఆదర్శం





**- కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**
**- చర్చిలను సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ చుంచుపల్లి డిసెంబర్ 25 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చి పాస్టర్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు .వాక్యోపదేశాన్ని జాన్ వెస్లీ భక్తులనుదేశించి ప్రసంగించినారు. క్రిస్మస్ సందర్భంగా రుద్రంపూర్ సెంట్ పీటర్స్ చర్చి ప్రాంగణంలోకి ఉదయకాలమే చేరుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా పాస్టర్ అనిల్ బాబు ఎమ్మెల్యే కూనంనేని కి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలం పరిసర గ్రామాల్లోని పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చిలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చిల అభివృద్ధికి సహకరిస్తానని, చర్చిల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకుపాస్టర్ లకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చర్చి కమిటీ సభ్యులు వున్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నివాసంలో క్రిస్మస్ వేడుకలు





**- శానిటేషన్ సిబ్బందికి నూతన దుస్తులు ప్రేమ విందు**
**- 40 మందికి నూతన వస్త్రాలు అందజేసిన ముఖ్య అతిథులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, చుంచుపల్లి డిసెంబర్ 25:( నిజం చెపుతాం): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు అక్కరపు రత్నకుమార్ నివాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుద్రంపూర్ ఉమ్మడి పంచాయతీ మాజీ ఎంపిటిసి సుందరి బాయామ్మ జే ఏ ఓ , టీ జి ఎన్ పి డి సి ఎల్ జ్యోతి , గోపికృష్ణ ఫిజికల్ డైరెక్టర్ కె ఎస్ ఎం , ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వారు పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా 40 మంది శానిటేషన్ సిబ్బందికి నూతన వస్త్రములు ముఖ్య అతిథులచే పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్వ మానవాళికి ప్రేమ కరుణ దయ నేర్పించే జీసస్ పుట్టుక మాత్రమేనని అటువంటి మహనీయుడి పుట్టినరోజు సందర్భంగా వారితో పాటు కొందరికి వస్త్ర దానం ప్రేమ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ పద్మాలకు అభినందనలు తెలియజేసిన ముఖ్య అతిథులు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ కలిగి ఉండాలని అందరితో మంచిగా కలిసిమెలిసి ప్రేమానురాగాలు తో ఉండడమే నాకు ఇష్టమని నేనొక్కడినే క్రిస్మస్ పండగ సందర్భంగా సంతోషంగా ఉంటే కాదని నాకున్న దాంట్లో నలుగురిని సంతోషపెట్టి ఒక్కరోజైనా ఆనందంగా ఉంచాలని ఆలోచనతో గత కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని మాకు ఉన్నదాంట్లోనే కొంతమందికి వస్త్ర దానం చేయడం మాకు మనసు తృప్తినిస్తుందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ఏసుక్రీస్తు వారు తెలియజేసారని అటులనే మేము కూడా మా తోటి వారితో ప్రేమతో మెలగాలని అందరం ఒకటే అన్న సాంకేతిక తో అందరితో కలిసి మేము కూడా ప్రేమ విందులో పాల్గొంటామని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**- చిర్రా రవీందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - క్రీస్తు బోధనలు అనుసరణీయం, సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం కోసం కృషి. లోకంలో పాపులను రక్షించి, ధర్మ స్థాపనకై యేసు ప్రభువు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచ ప్రజలు భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. మానవాళి మనుగడకు ప్రతీకలైన సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం మొదలగు మంచి గుణాలతో ప్రజలందరూ జీవించాలని క్రీస్తు బోధించాడు. జీవితంలో అనుసరణీయమైన క్రీస్తు బోధనలను అందరూ అనుసరించుచూ, దేవుని ఆరాధనతో క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ,



శేరిలింగంపల్లి క్రైస్తవ సోదర, సోదరీమణులకు మరియు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.మీ ఆత్మీయులు చిర్రా రవీందర్ యాదవ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

**-కవిరాజ్ తలారి సోషల్ మీడియా కన్వీనర్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కవిరాజు మాట్లాడుతూ ముందుగా శేరిలింగంపల్లి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు! ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, శాంతి, ప్రేమను నింపాలని కోరుకుంటూ, ఏసుక్రీస్తు దీవెనలతో మీకు, మీ కుటుంబ సభ్యులకు మరింత సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ, క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇట్లు కవిరాజ్ తలారి సోషల్ మీడియా కన్వీనర్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ.



# పాత బ్రాహ్మణపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి..**

మాడ్గుల డిసెంబర్ 25 (నిజం చెపుతాం):యేసు క్రీస్తు జననం సర్వలోకానికి పర్వదినం అని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పాత బ్రాహ్మణపల్లిలో అగ్ని జ్వాల మినిస్ట్రీస్ సోలోమన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ క్రీస్తు మార్గం ప్రేమ మార్గమని, ప్రేమతోనే ప్రజలందరిని ఆ ప్రభు కాపాడాలని ఆయన వేడుకున్నారు.డిసెంబర్ 25 యేసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారు నిర్వహించిన కార్యక్రమం ఆటపాటలతో సందడిగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు.పాస్టర్ జోఫీ బ్రదర్ మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వలోకానికి పర్వదినం అని,క్రీస్తు శక పురుషుడని క్రీస్తు మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరిస్తే పగ ద్వేషాలు ఉండవు అని క్రీస్తు మార్గం ప్రేమ మార్గమని ప్రేమతోనే ప్రజలందరినీ చూడాలని స్ఫూర్తిదాయకమైన మంచి సందేశాన్ని ఇచ్చారు.అనంతరం అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారి క్యాలెండర్ ను ఎమ్మెల్యే కశిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బ్రాహ్మణపల్లి పంచాయతీ నూతన పాలకవర్గానికి అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని కొండల్ రెడ్డి,విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, పాత బ్రాహ్మణపల్లిలో సర్పంచ్ కోర్ కోర్ తిరుపతయ్య కొత్త బ్రాహ్మణపల్లి లో సర్పంచ్ మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు జీవిత పరిస్థితులను మార్చే దేవుడు...

**- పి. సతీష్ కుమార్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నిరుపేదలకు సువార్తి కుడుగా పనిచేస్తూ లక్షలాదిమంది దైవాధీనులు పి. సతీష్ కుమార్ ను దేవుడిగా ఆరాధిస్తారు. క్రైస్తవేతర కుటుంబంలో జన్మించాడు. ఒకరోజు సతీష్ ఒక వీధి సువార్తికుడు యేసుక్రీస్తు జీవితాలను మార్చగలడని బోధించడం విన్నాడు. ఆ సందేశంతో ఆకర్షితుడైన సతీష్ 18 సంవత్సరాల వయస్సులో బోధించడం ప్రారంభించాడు. అతను 21 సంవత్సరాల వయస్సులో కల్వరి యూత్ మిషన్ను స్థాపించాడు. సతీష్ 1998లో లండన్, ఇంగ్లాండ్లో నియమితుడయ్యాడు. తరువాత, అతను గ్రేట్ బ్రిటన్ అంతర్జాతీయ మంత్రివర్గ మండలికి బిషప్ ఎన్నికయ్యాడు. 2003లో, అతను టెలివిజన్ ద్వారా కూడా బోధించడం




ప్రారంభించాడు, ఒక కార్యక్రమం ప్రసారం చేయబడింది. ప్రస్తుతం అతని ప్రసంగాలు నెలకు 6వందల కంటే ఎక్కువ కార్యక్రమాలతో ప్రసారం చేయబడుతున్నాయి, 16 భాషలలో ప్రసారం అవుతున్నాయి. దాదాపు 300 మిలియన్ల మంది ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. సతీష్ కుమార్ 2005లో 25 మందితో కల్వరి ఆలయాన్ని స్థాపించాడు. 15 సంవత్సరాలలో, ఇది 10 క్యాంపస్లలో 3 లక్షల మంది సభ్యులకు పెరిగింది. ప్రస్తుతం, హైదరాబాద్ మియాపూర్ లోని కల్వరి ఆలయం ప్రపంచంలో రెండవ అతిపెద్ద చర్చి. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, పెద్దలు, పిల్లలు మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు.

# ఈనెల 26న సిపిఐ శత వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



– ఈనెల 26వ తేదీ కి సిపిఐ శతవసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ పతాకాలు ఆవిష్కరించాలని సిపిఐ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ముళ్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... శ్రమకు తగ్గ ఫలితం దక్కాలంటే, శ్రమ దోపిడీ జరగకుండా ఉండాలంటే పోరాటమే మార్గమని కార్మిక కర్షక హక్కులే లక్ష్యంగా పనిచేసిన సిపిఐ పార్టీ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నదని పీడిత తాడిత ప్రజల హక్కుల కొరకు, విద్యార్థి యువజన మహిళా రక్షణ కొరకు దేశవ్యాప్తంగా ప్రజాసంఘాలను నిర్మించిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని, ముఖ్యంగా దేశంలో ప్రధానమైన వృత్తి వ్యవసాయం మరియు కార్మిక రంగం అని గుర్తించి రైతు సంఘం ఆధ్వర్యంలో మరియు కార్మిక సమస్యల పైన ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమించి అనేక కార్మిక చట్టాలను సాధించిన సంస్థని కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తయారు చేసి సమ్మె చేసే హక్కును.... సంఘం పెట్టుకొనే హక్కులు హరించి వేసిందని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధ%శీ% చేయాలని రైతు సమస్యలు పరిష్కరించలేని కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు సిపిఐ శత వార్షికోత్సవ ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రక బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వం- క్రీస్తు శకంగా మార్చివేసింది.

**-అనిల్ కుమార్ యాదవ్.**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో స్థానిక నియోజకవర్గ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు జయ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వం%ౌ% క్రీస్తు శకం గా మార్చివేసింది. ప్రేమకు, శాంతికి ప్రతీకగా యావత్ ప్రపంచం ఎంతో సంతోషంగా జరుపునుకునే పండుగ గా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి అండగా ఉంటుందని. ప్రార్థన మందిరాలకు గతం కన్న ఎక్కువ నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల పట్ల తన ప్రేమను చాటుకున్నారు అని తెలియజేశారు.

# చిల్లపల్లి బోడలదిన్నె గ్రామాల నూతన సర్పంచ్‌లకు ఘనంగాసన్మానం కార్యక్రమం





**- మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, డిసెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:చిల్లపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో ఉన్న చిల్లపల్లి బోడలదిన్న గ్రామపంచాయతీలలో ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గాలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో భాగంగా చిల్లపల్లి సర్పంచ్ కొడిద అపర్ణ మనోజ్ ,వైఎస్ సర్పంచ్ అశోక్, బోడల్ దిన్న గ్రామపంచాయతీ సర్పంచ్ వంగాల సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి, వైఎస్ సర్పంచ్ వంగాల మట్టారెడ్డి రెండు గ్రామల వార్డు నెంబర్ లను చిల్లేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నల్ల మేకల వెంకయ్య కార్యదర్శులు గోవిందు నల్ల మేకల కృష్ణ లచ్చయ్య నాగరాజు బయ్య నరసమ్మ తదితరులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జల శ్రీను అంజయ్య జ్యోతి వీరబాబు వెంకయ్య సురేష్ దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ అవార్డు



నేరేడుచర్ల, డిసెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:వాసవి క్లబ్ 104ఏ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా పనిచేస్తున్న నేరేడుచర్లకు చెందిన కొత్తా లక్ష్మణ్ ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఉత్తమ చైర్మన్ అవార్డు అందుకున్నారు. కొత్తా లక్ష్మణ్ నేరేడుచర్ల వాసవి క్లబ్ లో వివిధ హెూదాలలో పనిచేసి సమాజానికి సేవలందించారు. ఈ ఏడాది సుమారు 18 మంది దాతల నుండి నేత్రాలు ఇతర ఆర్గాన్ లు సేకరించడంలో కీలకంగా వ్యవహరించినందుకు ఉత్తమ చైర్మన్ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయ భాస్కరరావు, ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అవార్డు అందజేశారు. ఉత్తమ చైర్మన్ అవార్డు అందుకున్న లక్ష్మణ్ ను నేరేడుచర్ల మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి మరియు వనితా క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# బైంసా మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికుల నిరవధిక సమ్మె ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**- వెంట వెంటనే సమస్యలు పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రవే డిమాండ్**





డిసెంబర్ 25(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)బైంసా పట్టణంలోని మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఏడవ రోజు నిరవధిక సమ్మె కారణంగా పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మాజీ కౌన్సిలర్ అనిత బాలాజీ కాలనీలలో వీధుల గుండా చిత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి దుర్గంధం వ్యాపించడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు అవుట్సోర్సింగ్ వర్కర్స్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులు జీవో ప్రకారం ఫారెస్ట్ వేతనాలు చెల్లించాలి 2011 నుంచి 2025 వరకు పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయాలను వెంటనే చెల్లించాలి కనీసం మూడు రోజులు సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమ్మెపై స్పందించిన బైంసా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రవే పారిశుద్ధ కార్మికుల ఇమాండ్లను న్యాయ సమ్మతమైనవని పేర్కొన్నారు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ప్రజల ఆరోగ్యం పట్ల పారిశుద్ధతను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ కార్మికులు తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు మున్సిపాలిటీ కమిషనర్ కు తమ డిమాండ్లను తెలియజేస్తూ వెంటనే చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని కోరారు ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు

# నూతన సర్పంచ్ - ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన బిఆర్ఎస్ కార్యకర్తలు



నేరడిగొండ డిసెంబర్ 25నిజం న్యూస్, ప్రతినిధి : అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి,వార్డు సభ్యులు వొర్స సాయికిరణ్, ఆరెపల్లి విజయలక్ష్మి,వొర్స సునీత,తెడ్డోజీ లలిత, గుండ్ల సంతోష్, జాదవ్ ఆకాష్, బొజ్జ అనిత, సిడం సంబు,మాల రవి లను టిఆర్ఎస్ కార్యకర్తలు పూల గుచ్చలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో మాజీ సర్పంచ్ వొర్స రాజు యాదవ్, రెడ్ల కమలాకర్ రెడ్డి, వి ఎన్. రాజేశ్వర్, పొట్టవతి శ్రీనివాస్,కైరం కొండా ఉదయ్, సి, నీలేష్, వి ఎన్. రాజు,ఆడెపు హన్మయ్య,భూతి అడేల్లు,బ్రమ్మం గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ “101” వ జయంతి వేడుకలు

**- బీజేపీ పట్టణ ఆధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి**



నేరేడుచర్ల, డిసెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్: డిసెంబర్ 25 భారతదేశం గర్వించదగ్గ నాయకుడు, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి శత జయంతి మరియు సుపరిపాలన దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటం వద్ద దీపోత్సవ కార్యక్రమం నిర్వహించి, నివాళులు అర్పించిన తదుపరి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ అటల్ చూపిన బాటలో, మోడీజీ నేతృత్వాన ప్రజాపాలన , దేశ రక్షణ, సాంకేతిక సాంస్కృతిక అభివృద్ధి మరియు తదితర అంశాల్లో మన దేశం దూసుకుపోతున్నదని, వీరి మార్గంలో మేము కూడా ప్రజా సంక్షేమం, సుపరిపాలన కొరకు పాటుపడతామని తెలియజేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు , జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి , జిల్లా నాయకులు పార్తన బోయిన విజయ్ కుమార్ , సంకలమద్ది సత్యనారాయణరెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , సీనియర్ నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎడవల్లి సైదిరెడ్డి , చింతలచెరువు సతీష్, దేవిరెడ్డి నాగిరెడ్డి , బుస్స విమల మరియు తదితరులు పాల్గొన్నారు

# సిఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్



జన్నారం,డిసెంబర్ 25,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ కేంద్రంలోని ప్రముఖ సిఎస్ఐ చర్చ్ లో పాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకోవాలని యేసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడైన యేసుక్రీస్తు దీవెనలతో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతో పాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పేయి జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ



జన్నారం,డిసెంబర్ 25,(నిజం చెపుతాం న్యూస్) భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి 100వ జయంతి సందర్భంగా,భారతీయ జనతా పార్టీ జన్నారం మండల శాఖ బీజేపీ అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు.ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాజ్పేయి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య,ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అజ్మీర బద్రి నాయక్,బీజేవైఎం రాష్ట్ర మెంబర్ పవన్,పొనకల్ బీజేపీ ఉప సర్పంచ్ అప్పాల జలపతి,ప్రధాన కార్యదర్శి బూరగడ్డ జగన్,కిసాన్ మోర్చ అధ్యక్షులు బెడద గోపాల్,బూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్,పూర్ణ చారి,దిలీప్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- వాడూర్ గ్రామం నుండి మును ముందు భారీ చేరికలు ఉ ంటాయి**



నేరడిగొండ డిసెంబర్ 25 నిజం న్యూస్, ప్రతినిధి :నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి బోథ్ ఎమ్మెల్యే అనుచరులు ఈ రోజు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారిలో పాల కార్తీక్, సింగం జగదీష్, తెడ్డు అశోక్, కదారి నరేందర్, గాదె నడ్పి ఉషాన్న వారితో పాటు 60 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.చేరిన వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యే కోసం కష్టపడ్డామని, ప్రతి సందర్భంలోనూ తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బోథ్ ఎమ్మెల్యేను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఆడే గజేందర్ తో కలిసి వడూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అబుల్క మహేందర్, పాపన్న,వినోద్, అబుల్క రాములు, బుక రవికాంత్, గాదె ఉపేందర్,సింగం,అల్లూరి కిషోర్,తీగల రవి,రాం రాజు, ఏర్ల ప్రశాంత్ ,రాం రాహుల్, బుక సంకిత్, ఉమ్మకాంత్, ఏర్ల శ్రీధర్,సింగం మహేష్,సింగం కిరణ్,సిద్దార్థ్, ఏరెడ్ల సాయికుమార్, రాం స్వామి,అదుముల ఆదర్శ,సాయి గౌడ్,సింగం శివ కుమార్,అన్నారం సాయి, చొక్కపల్లి శ్యామ్,అబుల్క విఘ్నేష్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు వడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అయ్యప్ప పల్లకి ఊరేగింపులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ డిసెంబర్ 25 నిజం న్యూస్, ప్రతినిధి :నేరడిగొండ మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన అయ్యప్పస్వామి పల్లకి ఊరేగింపులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు చేసి పళ్ళకిని ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అందరూ భక్తి మార్గంలో నడవాలని, భక్తి మార్గంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మహేందర్ రెడ్డి ఉన్నారు.

## "వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026" ఎంపికైన త్రిబుల్ ఐటీ విద్యార్థి.



డిసెంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ట్రిపులైటీ బాసర ఈ3 సీఎస్.ఈ.కి చెందిన సాయికిరణ్, భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, జనవరి 10 నుండి 12 వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న "వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026" (నేషనల్ యూత్ ఫెస్టివల్ 2026) లో పాల్గొనేందుకు, తెలంగాణ నుండి 45 మంది ప్రతినిధులను ఎంపిక చేసేందుకు నిర్వహించబడ్డ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని స్థానం సంపాదించాడు.ఈ పోటీల ప్రక్రియ ఈ క్రింది విధంగా సాగింది: మొదటి దశ: దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న క్విజ్ పోటీతో ఈ ప్రయాణం ప్రారంభమైంది. రెండవ దశ: మొదటి దశలో విజయం సాధించిన వారు రెండవ దశలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు ఎంపికయ్యారు

మూడవ దశ: వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హైదరాబాద్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆహ్వానించారు. ఇందులో భాగంగా, "ఆత్మనిర్భర్ భారత్: మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్" అనే అంశంపై జరిగిన మూడవ దశ ప్రెజెంటేషన్ రౌండ్‌లో సాయికిరణ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆర్జియుకేటి వి.సి. ప్రొ. ఏ. గోవర్ధన్ సాయికిరణ్ ను అభినందించారు, ఆయన మాట్లాడుతూ, భారత దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలిపే బాధ్యత యువతదే అని అన్నారు. భారత దేశ చరిత్ర చాలా గొప్పదని, మన సంస్కృతి, నాగరికత అంతరించిపోకుండా భారత జీవన విధానాన్ని, దేశంలో సంస్కృతి నాగరికతను నిలబెట్టాలని, యువత చెడుదారి పట్టకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి ఘనంగా జయంతి వేడుకలు



డిసెంబర్25(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బైంసా పట్టణంలోని సంతోషి మాత ఆలయం సమీపంలో, నందు భయ్యా హోటల్ వద్ద గురువారం భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మాజీ కౌన్సిలర్ బాలాజీ సూత్రవే మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశానికి మూడుసార్లు ప్రధానిగా సేవలందించి, దేశ విధానాల రూపకల్పనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశాభివృద్ధి కోసం అటల్ చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, తాలోడ్ శ్రీనివాస్, పోశెట్టి, నందు భయ్యా, అనిల్‌తో పాటు జిల్లా ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నట్టల నివారణతో మూగజీవాల్లో ఎదుగుదల

**- పశు వైద్య అధికారి ఖాజా**



హుజూర్నగర్ మండలం డిసెంబర్ 25 నిజం చెపూతాం రూరల్ హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామంలో గ్రామ పశు వైద్యశాల యందు మూగజీవాలకు నట్టాల నివారణ మందు వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లక్కవరం గ్రామ సర్పంచ్ గవిని లింగస్వామి ఉచిత నటన నివారణ పంపిణీ కార్యక్రమం ప్రారంభించి ఈ షందర్భంగా పశువుల వైద్య అధికారి ఖాజా మాట్లాడుతూ మూగజీవాలలో నట్టల బెడద సర్వ సాధారణమని నేలకు దగ్గరగా మాత మేయడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు మేత లభ్యం కానప్పుడు పోషకాల లోపం ఏర్పడినప్పుడు వాన కాలం అనావృష్టి సందర్భాలు వల్ల అంటు వ్యాధులు ప్రబలిన సమయాలలో ఈ పరణ జీవుల బెడద అధికంగా ఉ ంటుందన్నారు గొర్రెలకు మేకలకు బట్టల నివారణ మందులు వేయడం వలన మూగ జీవాలను ఎదుగుదల ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఖాజా సర్పంచ్ గవిని లింగస్వామి గొర్రెలు మేకలు పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



హుజూర్నగర్ మండలం డిసెంబర్ 25 నిజం చెపుతాం రూరల్ హుజూర్నగర్ మండలం అమరవరం లక్కవరం గ్రామాలలో గెలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ వార్డ్ మెంబర్లను పట్టణ మండల కమిటీ ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలలో గెలిచిన మీరు గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు గ్రామపంచాయతీలో వార్డు సభ్యులుగా ఎన్నికైన కందుల రమణ రణపంగు మాధవి ఉభయ కమిటీలు ఘనంగా సన్మానించడం జరిగినది సూర్యాపేట జిల్లాలో సిపిఐ పార్టీ 6 గ్రామపంచాయతీలను గెలుచుకుందామని తెలియజేసినారు రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు మాట్లాడుతూ గౌరవ సభ్యులు గ్రామంలో ఆదర్శంగా ఉండాలని వారు కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లేశ్వరి జిల్లా సమితి సభ్యులు యల్లవుల రమేష్ దొంతగాని సత్యనారాయణ కందుల వెంకటేశ్వర్లు జడ శ్రీనివాస్ గుండా రమేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల రమేష్ మామిడి వెంకయ్య జడ వెంకన్న సురేందర్ సుందరి పద్మ ఉ మా కురితెట్టి స్వామి మంగయ్య రాములు ముస్తఫా సైదిరెడ్డి సిపిఐ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాగం తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- యస్.శ్రావణ్ కుమార్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 25 (నిజం చెపుతాం)విజన్ గ్రూప్ సంస్థల చైర్మన్ నాగం తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా హైద్రాబాద్ లోని మాదాపూర్ లో గోపాలపేట మండలం బుద్దారం గ్రామస్థులు పాల్గొని ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. పాల్గొన్న వారిలో బిళ్ళకంటి రాజు, యస్.శ్రావణ్ కుమార్, లచ్చ గౌడ్, కుర్మయ్య, మన్సూర్,నరేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు,సురేష్ నాయక్, నారాయణ రావు, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**-రాగం నాగేందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – క్రిస్మస్ పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని పలు చర్చి పాస్టర్ల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా పాస్టర్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఉద్దేశించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్పొరేటర్ ముందుగా క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏసు ప్రభువు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. సమాజానికి సంబంధించి ఆయన బోధనలు, ఆశయాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉ ంటాయని. తోటివారిని ప్రేమించడం మనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడం అవసరమైన చోట్ల త్యాగాలకు సిద్ధం కావడం ఇలా బైబిల్ లో అంశాలన్నీ మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని తెలిపారు. మనిషి ప్రతి మాటలో మానవత్వం, ప్రేమ ఉండాలని ప్రతి పనిలో సాయం చేసే గుణం ఉండాలని అన్నారు.మనందరం సమాజంలో అన్ని మతాలను గౌరవిస్తూ.. అన్ని మతాల మధ్య సమతుల్యత పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్, పాస్టర్ అంస్ట్రాంగ్, పాస్టర్ జ్యోతి ప్రకాష్, పాస్టర్ పాల్, పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ మోషే, పాస్టర్ ప్రభుదాసు, పాస్టర్ మోహన్, శేరిలింగంపల్లి డెవలప్మెంట్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, వార్డు మెంబెర్ శ్రీకళ, మహిళలు భాగ్యలక్ష్మి, జయ, కుమారి, లక్ష్మి, కళ్యాణి, రమేష్, సుధాకర్, సందీప్, ప్రవీణ్, వినయ్ ఆయా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం

**- కంటి అద్దాలను పంపిణీ చేసిన మాడ్గుల ఇన్ ఛార్జ్ సూదిని జైపాల్ రెడ్డి...**



మాడ్గుల, డిసెంబర్ 25(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని మాడ్గుల మాజీ ఎంపీపీ,పీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.కంటి వైద్యం ఖరీదు తో కూడుకున్నదని,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు వచ్చి ఉచితంగా శస్త్ర చికిత్సలు కంటి అద్దాలు అందించడం బీద ప్రజల పట్ల గొప్ప మనసున్న వ్యక్తిగా చెప్పవచ్చు. ఆయన చేసే సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది అని ప్రశంసించారు. శిబిరానికి 800 మంది హాజరైన వారిలో 350 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. 31 మంది పేషెంట్లకు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి,వార్డు మెంబర్లు మొగిళ్ళ కృష్ణయ్య, జెల్ల ఆంజనేయులు గౌడ్,మధ్యల గణేష్,నాయకులు అరవింద్ గౌడ్ విజయ్ అన్నేపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు భోధనలు సమాజానికి స్ఫూర్తి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి..**



మాడ్గుల డిసెంబర్ 25 (నిజం చెపుతాం):యేసు క్రీస్తూ భోధనలు సమాజానికి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు,క్రిస్మస్ పార్వదినం సందర్భంగా ఇర్విన్ రెడ్డిపురం చర్చిలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ దళపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని శేఖర్ రెడ్డి,బొడ్డు యాదయ్య,పగుడాల కొండయ్య,పాలకూర్ల శ్రీనివాస్,బొడ్డు శంకర్, సూదిని వేణుగోపాల్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ దివ్య ప్రశాంత్ రెడ్డి,పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్, అల్లె మల్లేష్ యాదవ్, అర్కంటి కిరణ్,నాయకులు సలీం,గుండె వెంకటేష్,ఎరుకలి శివకుమార్,బాతుక కొండల్ యాదవ్,వేముల రమేష్,బావండ్లపల్లి అశోక్,స్వామి, లక్ష్మణ్,థామస్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సమాధిని సందర్శించిన జర్నలిస్ట్ నాయకుడు

**- దరువుల శంకర్..**



మాడ్గుల డిసెంబర్ 25( నిజం చెపుతాం):భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధిని గురువారం నాడు జర్నలిస్టు నాయకుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ సందర్శించారు. మహారాష్ట్రలోని ముంబై పట్టణంలో గల దాదర్ రోడ్డులో గల చైత్య భూమిని (అంబేద్కర్ సమాధి) స్థలాన్ని కుటుంబ సభ్యులు ,గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమాధి చేసిన స్థలం వద్ద బౌద్ధమత సాంప్రదాయ ప్రకారం ప్రార్థన నిర్వహించి పూలమాలతో అంబేద్కర్ సమాధికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దరువుల శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ నిర్వహించిన ఉద్యమాలు, ప్రజలతో నిర్వహించిన అనేక పోరాటాలకు సంబంధించిన ప్రదర్శనశాలను తిలకించారు. అంబేద్కర్ చూపిన దారిలో దళిత బహుజనులు నడుచుకోవాలని, రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం కొనసాగించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆదోని జిల్లా సాధించే వరకు మా ఉద్యమం ఆగదు- జేఏసి



ఆదోని డిసెంబర్ 25 (నిజం న్యూస్)జిల్లా సాధన జేఏసి ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు ఆదోని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 40వ రోజు రిలే నిరాహారదీక్షలో పెద్ద ఎత్తున బిజెపి మహిళా నాయకురాళ్ళు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆదోని, ఎమ్మిగనూరు పత్తికొండ ఆలూరు మంత్రాలయం ఐదు నియోజకవర్గాలు కలిపి ఆదోని జిల్లా ఏర్పాటు చేసినప్పుడే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఆదోని జిల్లా సాధన జరిగితేనే విద్య వైద్యం వ్యవసాయం సాగునీరు తాగునీరు, అందుబాటులోకి వచ్చి కర్షక కార్మిక రైతులు అభివృద్ధి చెందుతారని అలాగే పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని తద్వారా ఆదోనికి నూట ఇరవై కిలోమీటర్ల దూరం వెళ్ళి ఉన్నతాధికారులను కలిసే వ్యయప్రయాసలు తగ్గుతాయని తద్వారా ఆదోని చుట్టుపక్కల తాలూకాలు కూడా దినదినాభివృద్ధి చెందుతాయని కాబట్టి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్దమనసుతో ఆలోచించి ఆదోని ప్రాంతం అభివృద్ధి కోసం ఆదోనిని జిల్లా ప్రకటించాలని కోరుతున్నామని లలితమ్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్ పద్మావతి, రత్నా బాయ్ మార్కెట్ యార్డు డైరెక్టర్,వినీతాగుప్త,డి.సుశీలమ్మ, భాగ్యలక్ష్మి,ఉషారాణి,కామేశ్వరి, అంజలి, సుశీల,పద్మావతి, శ్యామల, ఈశ్వరి,తిమ్మక్క, మొదలైన వారు పాల్గొన్నారు..

# ఏసుక్రీస్తు బోధనలతో సమాజంలో శాంతి, ఐక్యత- మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( అమలాపురం),చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో...డిసెంబర్ 25.. నిజం చెపుతాం న్యూస్... ఏసుక్రీస్తు బోధనలు ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయని, సాటి మనుషుల పట్ల ప్రేమ, దయ కలిగి వారిని ప్రేమించు అనే ఏసుక్రీస్తు మాటలు సదా ఆచరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని మద్దాల వారి పేట, ఎంఎస్ఎన్ కాలనీ, బి ఎస్ ఆర్ కాలనీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పళ్ళంరాజుతో కలిసి పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకునే పండుగని, యేసుక్రీస్తు చూపించిన ప్రేమ, కరుణ, దయ, శాంతి ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేదవారికి వృద్ధులకు, వితంతులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి సుభాష్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పళ్ళం రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, సంఘ పెద్దలు, క్రైస్తవ జన సమూహం, వాసంశెట్టి చినబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి.



# రంగాపురంలో టీడీపీ నేతల ఆరోపణలను ఖండించిన వైఎస్ఆర్సిపి నేతలు


అనపర్తి డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,గ్రామ టీడీపీ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను వైయస్ఆర్‌సీపీ నేత సాగి రాజేష్, రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సాగి రాజేష్ మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో అనుమతులకు మించి కుడుముల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, ప్రతి ట్రిప్‌కు రూ.500 లంచం తీసుకుంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చకనే తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని, పదవుల ఆశతో పార్టీ మారలేదని తనపై జోష్ బాబు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.అదేవిధంగా సర్పంచ్ గండికోట వీరభద్రరావు మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ పోస్టులు అమ్ముకొని డబ్బులు తీసుకున్నానని, కోత మిషన్లు విక్రయించానని టీడీపీ నేత అప్పలస్వామి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని ఖండించారు. గతంలో మీరు చేసిన పనులను ఇప్పుడు తనపై నెట్టివేయడం సరికాదన్నారు.మేమే రోడ్లు వేశాం,మా రోడ్లపైనే మీరు ప్రచారం చేస్తున్నారు అంటూ అహంకారంగా మాట్లాడడం తగదని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు రోడ్లు వేయడం అనేది



ప్రజాసేవలో భాగమని,దానిని అహంకారంగా చెప్పుకోవద్దని హితవు పలికారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మంజూరు చేసిన గ్రాంటుతో అప్పలస్వామి ఇంటి రెండు వైపులా డ్రైన్లు వేశామని,ఆయన తల్లికి కూడా తమ ప్రభుత్వ హయాంలోనే పెన్షన్ మంజూరైందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులుగా చేసిన ప్రతి పని ప్రజాసేవగానే భావించాలని సూచించారు.అలాగే గ్రాసిం ఇండస్ట్రీ, రంగాపురం సెల్ టవర్, గ్రామంలో ఆరోగ్య సేవలు మెరుగుపడలేదన్న అంశాలపై చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని వైయస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# భక్తి తరంగాలతో ఉప్పొంగిన బలభద్రపురం

**- ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ముగిసిన తూర్పు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు**



బిక్కవోలు, డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్,ప్రతినిధి రత్నారెడ్డి)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో,సంప్రదాయబద్ధంగా అత్యంత వైభవంగా ముగిశాయి.ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి నిర్వహించిన వివిధ ప్రధాన సేవలు,కార్యక్రమాలు భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.మంగళవారం రోజు గ్రామంలోని స్త్రీమూర్తులు సంప్రదాయ వస్త్రధారణలో కోనేరు నుంచి పవిత్ర జలాన్ని శాస్త్రోక్తంగా తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆ కోనేరు జలంతో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి విశేష అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం చక్రస్థానం, సాయంత్రం తెప్పోత్సవ సేవ,రథోత్సవం వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా సాగాయి. స్వామివారు రథంపై మాఢ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు,అలంకార సేవలు,ఆరాధనలు ఘనంగా నిర్వహించగా, స్వామివారు భిన్న భిన్న అలంకారాల్లో భక్తులను మురిపించారు.ఉత్సవాల్లో భాగంగా పల్లకీ సేవలు,వివిధ వాహన సేవలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం,చుట్టుపక్కల ప్రాంతాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పండుగ ఎ ా త ా వ ం ణ ం నెలకొంది.మహిళలు,యువత,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు సజావుగా నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో చక్కటి ఏర్పాట్లు చేశారు.బుధవారం రోజు నిర్వహించిన పూర్ణాహుతితో ఈ బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ముగిశాయి.వేద పండితుల వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.అనంతరం స్వామివారి ఆశీర్వచనంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కటాక్షం పొందారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శాంతి,భక్తుల శ్రేయస్సు, లోక కళ్యాణార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని మరింత బలపరిచాయని గ్రామస్తులు తెలిపారు.ఉత్సవాలను అత్యంత క్రమబద్ధంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను భక్తులు హృదయపూర్వకంగా ప్రశంసించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన కమిటీకి,నిర్వాహకులకు,స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ మహోత్తర కార్యం విజయవంతంగా నిర్వహించబడేందుకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి భక్తునికి మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ఆకాంక్షించింది. వచ్చే సంవత్సరం స్వామి వారి ఆశీస్సులతో,భక్తుల సహాయ సహకారాలతో బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయ్ 100వ జయంతి

బిక్కవోలు డిసెంబర్ 25(నిజం చెపుతాం న్యూస్)దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజపేయ్ గారి 100వ జయంతి సందర్భంగా బిక్కవోలు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు దుర్గా రెడ్డి వాజపేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజపేయ్ గారు దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన మహానేత అని కొనియాడారు. రాజకీయాల్లో నిబద్ధత, దేశభక్తికి ఆయన ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోగాది వెంకటరమణ, ఓవి కృష్ణ గారు, మండల కమిటీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు



పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం.. జెండా ఎగరేద్దాం





**- బేషీజాలు వద్దు పార్టీ పటిష్టతనే ముద్దు**
**- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది**
**- కుటుంబ కుమ్ములాట లతో పార్టీ కూలిపోవడం ఖాయం**
**- డిసిసి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**
**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకారం..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 25 (నిజం చెపుతాం)గురువారం నిర్వహించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు నూతన డిసిసి కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఇందిరాపార్క్, రాజీవ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్న వారు మాజీ రాజ్యసభ సభ్యులు గౌరవ వి. హనుమంతరావు తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆబ్కారి శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, అలాంటి అంపశయ్యపై ఉన్న పార్టీ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గానికి ఎలాంటి లబ్ధి చేకూరాదని కేవలం కమిషన్ల కోసం పనులు చేసి అర్ధాంతరంగా వదిలిపెట్టిన నాయకులు నేడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి మేం నీరు తెచ్చిన మేం నీరు మీరు చర్చినమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.పదేళ్లలో అభివృద్ధిని పట్టించుకోలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదల కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వనపర్తి నియోజకవర్గంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతయిందో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో శ్యామ్ అగ్రగామిగా నిలవాలి





**-ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.**

కాకినాడ,డిసెంబర్ 25 (నిజం ప్రతినిధి):పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని విభాగాల్లో కాకినాడకు చెందిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ అగ్రగామిగా నిలవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ ఏడాది వివిధ పరీక్షల్లో గణనీయమైన ఫలితాలు సాధించిందని అదే తరహాలో శ్యామ్ ఖ్యాతి జాతీయ స్థాయికి చేరాలని ఎంపీ తంగెళ్ల అన్నారు. గురువారం శ్యామ్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజికల్ గ్రౌండ్ను ఎంపీ తంగెళ్లతో పాటుగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల ట్రైనింగ్ విభాగాలను పరిశీలించారు. శ్యామ్ ఇన్స్టిట్యూట్ దినదినాభివృద్ధి చెందాలని తంగెళ్ల, రాజశేఖర్, నానాజీలు కోరారు. శ్యామ్ సంస్థలో విద్యార్థులను ప్రతిభావంతులుగాను, ఉన్నత ఉద్యోగ అవకాశాల్లో తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ శ్యామ్ అతని బృందాన్ని కాకినాడ జిల్లా పోలీస్ అదనపు ఎస్పి ఎ శ్రీనివాసరావు అభినందించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





హుజూర్ నగర్ డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ నియోజక వర్గంలో పలు చోట్ల క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న మధ్య రాత్రి మఠంపల్లి శుభవార్త చర్చిలో మిడ్ నైట్ మాస్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారుఈరోజు హుజూర్ నగర్ లో శ్రీనగర్ కాలనీ చర్చి, తిలక్ నగర్ చర్చి, మేళ్ళచెరువు రోడ్డులోని చర్చి, గోవిందాపురం చర్చి, సాయిబాబా థియేటర్ వెనుక చర్చి,మిర్యాలగూడ రోడ్డులో చర్చి, దద్దనాల చెరువు కాలనీ చర్చి, లక్ష్మీ నరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ టీజీవోస్ ఫోరమ్‌కు అడ్హక్ బాడీ

**- కన్వీనర్ గా డి.శ్రీరామ్ లెక్చరర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 25 (నిజం చెపుతాం)హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పాలిటెక్నిక్ పి జీవో ఫోరమ్‌కు నూతన అడ్హక్ బాడీని నియమించారు.కన్వీనర్ గా శ్రీ. డి. శ్రీరామ్ లెక్చరర్ (ఈసీ), రామంతాపూర్ కాలేజ్, కో. కన్వీనర్లుగా శ్రీమతి, అనిత రెడ్డి, శ్రీ. షేక్ ఖలీల్, శ్రీ. ధరావత్ భావు సింగ్, మరియు శ్రీమతి. కె.సంతోషి గార్లను నియమించారు.సభ్యత్వ నమోదు, ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. 60 రోజులలోపు సభ్యత్వ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ



సందర్భంగా సెంట్రల్ టి.జీ. ఓ.హాలో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్ రావు కి మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ. వి.సురేష్ గారు, జనరల్ సెక్రటరీ ఎ.సత్యనారాయణ కి కన్వీనర్ మరియు కో. కన్వీనర్లు టీజీవో కృతజ్ఞతలు తెలిపారు.

### కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరైన

# సర్పంచ్ పగడాల రవి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 25 (నిజం చెపుతాం)గురువారం నిర్వహించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన చీర్కపల్లి గ్రామ సర్పంచ్ పగడాల రవి ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ రవి,జమ్మి మల్లేష్, సత్యనారాయణ గౌడ్, యువనాయకులు రాజేష్ పాల్గొన్నారు.



# దర్జాగా...కబ్జా!





**- సాదువెల్లి బస్టాండ్ వద్ద రోడ్డుపక్కన మాయమైన భూమి**

**-ప్రక్షాళన చేయాలంటున్న గ్రామ ప్రజలు**

యాదగిరిగుట్ట,డిసెంబర్25(నిజంచెపుతాం) మండలంలోని సాదువెల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలో అక్రమంగా. నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ భూమి కావడంతో గతంలో అక్కడ ప్రజలకు నీటి సౌకర్యం కొరకు (బోరింగ్ ) చేతిపంపుల ఏర్పాటు చేసిన స్థలాన్ని అక్కడి స్థలం ముంద నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వ్యక్తులు ఆ స్థలంపై కన్నేసి అక్రమంగా షెడ్డు నిర్మించారు. దీంతో రోడ్డు కోసం వదిలేసిన స్థలం తక్కువ అవడంతో మూలమలుపు ఉండడంతో ఆర్టీసీ బస్సులు డ్రైవర్లు మూలమలుపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బస్సులు సాధువెల్లి రాకుండా నేరుగా గౌరయపల్లి నుండి వెళ్ళిపోతున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కబ్జా ఆయన స్థలాన్ని స్వాధీనం చేసుకోలేకపోయారు. దీనిపై ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టిన నూతన పంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించి ఒక నిర్ణయం తీసుకొని రోడ్డు వెడల్పు చేయించాలని గ్రామ ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





ఇల్లంతకుంట డిసెంబర్ 25(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్తలు ముత్యం బాల గౌడ్(కన్నెస్వామి), ముత్యం కిరణ్ గౌడ్ ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మాలా ధారణ స్వాముల తో పాటుగా, భక్తులు విచ్చేశారు.అయ్యప్ప స్వామి గురు పూజ్యులు, ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాల తో పాటుగా, పేట తుళ్ళి,అన్న ప్రసాద వితరణ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజుశర్మ, గురు స్వాములు ఎర్రోజు గోపాల చారి, బిల్లా రఘువీర్,కామల్ల ఎల్లయ్య ,ఎలుక దేవయ్య ,ముంజ భూపతి, ఈదుల రవీందర్ రెడ్డి ,రమణారెడ్డి తో పాటుగా,అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం




వలిగొండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం పోలేపాక యాదయ్య అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరాలు నిండి నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భముగా జనవరి 18న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది. ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్, మిరట్ పెషధర్ కేసులు పెట్టి నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు. అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది. తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి, 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది "గరీబ్ హటావో " అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది, అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు పులిపల్పుల మల్లేశం, సలిబద్రి రవీందర్, నరిగె యాదయ్య, సుద్దాల సాయికుమార్, బుడిగె సుదర్శన్, కట్ల యాదగిరి, మారోజు నరసింహచారి, సలిగంజి కృష్ణ కుమార్, యాస జనార్దన్ రెడ్డి, సొప్పరి వెంకటేశం, కోయగురి మల్లయ్య, పోసినబోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు

# గాస్పల్ చేర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**- క్రిస్మస్ పండుగ వేడుకలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్25(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక కిసాన్ నగర్ గాస్పల్ చేర్చిలో క్రిస్మస్ వేడుకలు భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రధానలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈరోజు క్రిస్మస్ పండగ దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకుంటున్నారు. చాలా సంతోషంగా ఉంది. ఇక్కడికి వచ్చిన భక్తుల అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తీ,బట్టు ప్రేమ్ కుమార్,తాంగేళ్ళపల్లి రవికుమార్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,కూర వెంకటేష్,బిస్కోంట్ల సత్య నారాయణ,బద్దం వాసు,బట్టు రాంచంద్రయ్య,మహిళలు తదితరులు తదితరులు పాల్గున్నారు.

# మానవహక్కుల కోసం సాగిన చారిత్రక ఘట్టం మనుస్మృతీ దహనం

**- దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి**





డిండి డిసెంబర్ 25, నిజంచెపుతాం:దేవరకొండ పట్టణంలో నేడు బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి ప్రతులను మాల మహానాడు నాయకులు తగలబెట్టారు ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ భారతదేశ సామాజిక చరిత్రను 'మనుస్మృతి దహనం' పూర్వం, తర్వాతి కాలంగా విభజించవచ్చు అని 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేలాది మంది అనుచరుల తో మనుస్మృతిని దహనం చేశారు అని ఇది కేవలం ఒక పుస్తకాన్ని తగులబెట్టిన ఘటన కాదుబీ వేల ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. మానవ హక్కుల కోసం సాగిన ఒక చారిత్రాత్మక ధిక్కార స్వరం.చవదార్ చెరువు పోరాటం1927 మార్చిలో మహద్‌లోని 'చవదార్' చెరువు నీటిని అంటరానివారు తాగే హక్కు కోసం అంబేద్కర్ సత్యాగ్రహం చేశారు. మున్సిపాలిటీ తీర్మానం ఉన్నప్పటికీ, అంటరానివారు నీటిని ముట్టుకున్నారని అగ్రవర్ణ ఉన్మాదులు వారిపై దాడి చేసి, ఆ చెరువును 108 గండాల పంచగవ్యంతో "శుద్ధి" చేశారు. ఈ చర్య అంబేద్కర్‌ను తీవ్రంగా ఆలోచింపజేసింది. అని మనుషులు తాగే నీటిని జంతువులు తాగొచ్చు కానీ, తోటి మనుషులు తాగితే అపవిత్రం అవుతుందనే అమానవీయ ఆలోచన వెనుక ఉన్న మూలాలను ఆయన అన్వేషించారు. ఆ వివక్షకు మూలమే 'మనుస్మృతి' అని అంబేద్కర్ గుర్తించారని అన్నారు అంబేద్కర్ ఈ నిర్ణయాన్ని కేవలం ఆవేశంతో తీసుకోలేదు. మనుస్మృతిలోని అమానవీయ సూత్రాలు సమాజ పురోగతికి ఎలా అడ్డుపడుతున్నాయో ఆయన సోదాహరణంగా వివరించారని అన్నారు.జన్మత అసమానత మనిషి హోదాను ప్రతిభను బట్టి కాకుండా, పుట్టుకను బట్టి,కుల వ్యవస్థ నిర్ణయించే సూత్రాన్ని మనుస్మృతి ప్రబోధించింది.మహిళా సాధికారత కోసం హిందూ కోడ్ బిల్లు ద్వారా స్త్రీలకు ఆస్తిలో సమాన వాటా, విడాకులు తీసుకునే హక్కు కల్పించడంలో మనుస్మృతిలోని పితృస్వామ్య భావజాలాన్ని తొలగించాలనే అంబేద్కరిజం ప్రతిబింబిస్తుంది. గుర్తు చేశారు నేటి తరానికి సందేశంనేటి ఆధునిక సమాజంలో కూడా కుల వివక్ష, స్త్రీలపై దాడులు పూర్తిగా రూపుమాసిపోలేదు. అని అన్నారు మనుస్మృతి దహనం అనేది కేవలం ఒక చారిత్రక ఘట్టం కాదు, అది ఒక నిరంతర ప్రక్రియ. అమానవీయమైన ఆలోచనలను, వివక్ష చూపే భావజాలాలను మనుషుల మనసుల నుండి దహనం చేసినప్పుడే అంబేద్కర్ కలలుగన్న సమసమాజం సాధ్యమవుతుంది.డాక్టర్ అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేయడం ద్వారా భారతదేశానికి ఒక నూతన విజ్ఞాన వెలుగును అందించిందని. అది ఒక గ్రంథంపై విజయం కాదు, చీకటి యుగంపై ఆధునిక మానవ విలువల సాధించిన విజయం. ప్రతి ఏటా డిసెంబర్ 25ను 'మనుస్మృతి దహన దినోత్సవం'గా జరుపుకోవడం అంటే, రాజ్యాంగం అందించిన స్వేచ్ఛను, సమానత్వాన్ని గౌరవించుకోవడమే అని అన్నారు ఈ కార్యక్రమంలో సల్వాది పెద్దులు, యేకుల అంబేద్కర్, గోరటి అంజి కాల గోరటి అంజి కాలే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# పనితీరు నచ్చి కాంగ్రెస్‌లో చేరికలు



వలిగొండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) ప్రజాపాలన పనితీరు నచ్చి నూతన వార్డు మెంబర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో ఛేరుతున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు దంతూరి పరమేష్ గౌడ్, నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి వార్డు మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్, కోనపురి అనురాధ లింగస్వామి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు. బాలగోని నరసింహ గౌడ్ రాపోలు మల్లేశం, రాపోలు మంజుల సునీల్, ప్రముఖ పారిశ్రామికవేత బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్, ఫాలోజు రాజయ్య, గోద అచ్చయ్య గౌడ్, దేవరపల్లి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం గణేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, పులగం అంజిరెడ్డి, రాపోలు ఎల్లయ్య, దంతూరి దుర్గయ్య గౌడ్, దంతూరి మల్లయ్య గౌడ్, రాపోలు విష్ణువర్ధన్, రాపోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్



వలిగొండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులాలకు, మతాలకు అతీతంగా గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి, యువత కోసం గ్రంథాలయం, క్రీడాకారుల కోసం భవనం ఏర్పాటు చేసే విధంగా గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లను, పెద్దలను, యువతని అందరిని కలుపుకొని ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్కూరి రాములు, యూత్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, నాగిల్ల రాము, ఉపాధ్యక్షులు ఎండి పాషా, చెవ్వ పవన్, సూరబోయిన దయాకర్, ప్రధాన కార్యదర్శిలు బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, కార్యదర్శి బద్దుల ప్రశాంత్, కోశాధికారి మల్లం సాయి, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంజి అశోక్, కాసుల పెద్దులు కడవెరి యాదగిరి, గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో భాగంగా ఆలేరు మాజీ జెడ్పిటిసి,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి పాల్గొని క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె ఆలేరు పట్టణంలోని వివిధ క్రైస్తవ చర్చిలను సందర్శించి,ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగ అనేది ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏసుక్రీస్తు జన్మదినోత్సవం అని పేర్కొన్నారు.ప్రేమ,శాంతి,దయ,కరుణ వంటి విలువలతో ఒకరినొకరు గౌరవిస్తూ జీవించాలని ఏసుక్రీస్తు మానవాళికి సందేశమిచ్చారని ఆమె తెలిపారు.మానవాళిని రక్షించేందుకు క్రీస్తు ఈ లోకానికి వచ్చారని ఆమె పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ఉండాలని,సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అన్ని చర్చిలలో క్రైస్తవ సోదర,సోదరీమణులతో కలిసి క్రిస్మస్ సంబరాల్లో ఆమె



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం వెంకటస్వామి,బ్లాక్ అధ్యక్షులు ఎంఎస్.విజయ్ కుమార్,జాల పవనిజ అదృష్టి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువతరం..


భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) :- గల్లి గల్లికి గంజాయి పల్లెలకు కూడా పాకిన గంజాయి మత్తు తెలియని మత్తులో గమ్మత్తుగా తుల్లుతు చేస్తున్న పోరగాండ్ల వింత చేష్టల ఎంజాయ్.. మత్తుకు అలవాటై వ్యసనంగా మారి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నా యువతి యువకులు. మత్తు బతుకు చిత్తు చిత్తు అన్న సంగతి ఎందుకు మరిచిపోతున్నారో యువతరం. ఏదైతే వద్దు అంటామో దానికె ఆకర్షితులైతున్న నవ సమాజం. ఎటు పోతుందో యువతీ యువకులు ఆలోచన, ఎందుకు పక్కదారి పడుతుందో తెలియని తికమక తెలిసి తెలియని టీనేజి ప్రభావమా, పెరిగిన పరిసరాల ప్రభావమా, కాలేజీలో దోస్తుల ప్రభావమా, యువతనే టార్గెట్ చేస్తూ తన డ్రగ్స్ మాఫియాని అంచలంచలుగా పెంచుకుంటున్న డ్రగ్స్ మాఫియా ప్రభావమా..!! డ్రగ్స్ అంటే తినే ఎగ్స్ అనుకుంటున్నారో లేక చికెన్ లెగ్స్ పీస్ అనుకుంటున్నారో తింటే ఎనర్జి వస్తుందని అనుకుంటున్నారెమో తెలియదు గాని డ్రగ్స్ లేకుంటే లైఫ్లో కిక్కు లేదు మత్తు లేదు అని ఫీలవుతున్నారో.... ఒకప్పుడు ప్రధాన నగరాల్లో మాత్రమే గంజాయి దొరికేది ఇప్పుడు గల్లి గల్లికి దొరుకుతుంది గంజాయి లేకుంటే బతుకులో కిక్ లేకుండా పోయింది అనుకుంటున్నారేమో గాని కిక్ కాదు కదా కసాయిలా తయారవుతున్నామనేది మర్చిపోతున్నరు నేటి యువతరం. మత్తు లైఫ్ ఇస్ డెత్ అన్న చీకు చింత లేకుండా ఉన్నారు నేటి నవతరం. డ్రగ్స్ అమ్మేవాడు వాడిబిజినెస్ ని విస్తరించాలనుకుంటాడు ఇంకా సంపాదించాలను కుంటాడు కానీ మన బుద్ధి ఏమైంది ప్రభుత్వాలు కూడా ఉపేక్షించడం లేదు సహించడం లేదు అవగాహన కూడా కల్పిస్తున్నారు తెలియజేస్తున్నారు అయినా తెలిసి తెలిసి గోతిలోకి దుంకడం ఎందుకు జీవితాన్ని కోలిపోవడం ఎందుకు మంచి



అలవాటును పది ఇచ్చి కొనుక్కోవాలి అలాగే చెడ్డ అలవాటును పది ఇచ్చానా వదులుకోవాలి అంటారు కానీ చెడుని పది ఇచ్చి కొనుకుంటున్నట్టు ఉంది పరిస్థితి. చెట్టంత మనిషి ప్రయోజకుడు అయ్యి కన్నోలకు చేదోడు వాదోడుగా నిలిచేది పోయి అండదండగా ఉంటూ నీడనిచ్చేది పోయి కన్నవాళ్ళ కండ్ల ముంగట నాశనం అవుతుంటే బతుకు నడిరోడ్డు మీద దిగజారుతుంటే కన్నీళ్ల శోకసంద్రం పెట్టిస్తున్నారు. యువతి యువకులు రేపటి భవితకు మార్గనిర్దేశకులు స్ఫూర్తిదాతలు కానీ గంజాయి మత్తులో తేలుతూ దృఢంగా ఉన్న శరీర దేహాన్ని అస్తిపంజరంవలే చేసుకుంటున్నారు. కండలు తిరిగిన వీరులు లెక్క ఉండవలసిన దేహం లుకలుక చేసుకుంటున్నారు బంగారు భవిష్యత్తును బీటలుబారే విధంగా తయారవుతున్నారు. ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది అనే నానుడి కి చెదలు పట్టిస్తున్నారు అలాంటి యువత మారకపోతే గంజాయి అలవాటు మానకపోతే ఉన్న ఒక్క జీవితాన్ని తనకు తానుగా నాశనం చేసుకున్న వాళ్ళం అవుతాం అందుకే యువత మేలుకో.. దేశాన్ని ఏలుకో... ఆదర్శంగా నిలిచిపో....

# రఘునాధపురం,వీరారెడ్డిపల్లి డబుల్ బీటి రోడ్డుకు 60 కోట్ల78 లక్షలు మంజూరు

**-నిధులు మంజూరు చేసినందుకు మంత్రి,ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు బుడిగె పెంటయ్య గౌడ్**



రాజపేట,డిసెంబర్ 25(నిజంచెపుతాం) ఆలేరు నియోజకవర్గం లోని రాజపేట మండలం రఘునాధ పురం గ్రామం నుండి తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి వరకు నిర్మిస్తున్న డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో 60 కోట్ల 78 లక్షల రూపాల నిధులు మంజూరు చేసినందుకు, రోడ్డు భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులు, ప్రజా ప్రభుత్వం బీర్ల అయిలయ్య కృషితో నెరవేరిందని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణంతో ఇక్కడి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు

మోటకొండూరు:డిసెంబర్ 25(నిజం చెపుతాం) మోటకొండూరు పట్టణ కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి గారు దేశానికి చేసినటువంటి సేవలను స్మరించుకుంటూ మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిర రవీందర్,నూతన గౌరవ వార్డు సభ్యులు రేగు మల్లేష్,బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్,దేవరకొండ శంకర్,రేగు నాగరాజు,జివిలికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 26న ఆలేరులో అరుణ పతాక ఆవిష్కరణ : చెక్క వెంకటేష్

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సమావేశానికి ఆలేరు మండల అధ్యక్షుడు కందుల మధు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డమీద 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26న 101వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆలేరులోని బస్ స్టేషన్ సమీపంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ అనేక దశాబ్దాలుగా భూమి కోసం,భుక్తి కోసం,ప్రజల హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు,పోరాటాలు చేసిన పార్టీ అని పేర్కొన్నారు.తెలంగాణ విముక్తి ఉద్యమంలో రాజరిక పోకట్లకు,దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన చరిత్ర సిపిఐదని తెలిపారు.పది లక్షల ఎకరాల భూమి,తాగునీరు,సాగునీరు వంటి ప్రజా ప్రయోజనాల సాధన కోసం అనేక కష్టనష్టాలను భరించి ముందుకు సాగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,రజాకార్ల దాడులకు ఎదురొడ్డి నిలబడి సాగిన పోరాటాల్లో వేలాది మంది అమరులయ్యారని




గుర్తు చేశారు. “భాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతాం” అనే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన పోరాటం సిపిఐ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు.ఈ గొప్ప చరిత్ర మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది మహాసభకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలిరావాలని చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గుట్టిపాముల శ్రీనివాస్,రాజు,బొడ్డు ఆంజనేయులు,ఎండి.అభి,కందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల రామలింగంపల్లి తండా స్మశాన వాటికకు కొత్త రోడ్డు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం):- భూదాన్ పోచంపల్లి మండలం రామలింగంపల్లి గ్రామంలో గత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రామలింగంపల్లి తండా గ్రామస్థుల కల ఎట్టకేలకు సాకారమైంది. స్మశాన వాటికకు వెళ్లేందుకు సరైన దారి లేక, వర్షాకాలంలో బురదలో నానలేక గ్రామస్థులు పడుతున్న అవస్థలకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి చరమగీతం పాడారు. గత అనేక సంవత్సరాలుగా స్మశాన వాటికకు రోడ్డు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మృతదేహాలను తరలించే సమయంలో తండావాసులు పడే కష్టాలు వర్ణనాతీతం. గ్రామస్థుల విన్నపాన్ని మన్నించి, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, రోడ్డు అందుబాటులోకి రావడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా కష్టాలు చూసి మా కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే గారికి ఎంతో రుణపడి ఉంటాం అని గ్రామస్థులు ఉద్వేగంతో తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బంటు గణేష్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మండల అరుణ నరసింహ, మండల సహాయ కార్యదర్శి మండల వెంకటయ్య, మండల కొండలు, ఒకటో వార్డు



సభ్యులు బంటు మంజుల గణేష్, నాలుగో వార్డ్ సభ్యులు లాకావత్ సోనీ నాయుడు, ఏడో వార్డ్ సభ్యులు మండల రమ్య మహేష్, బంటు లింగస్వామి, గంగాదేవి కొండల్, గంగాదేవి పోషాల్ నాగేష్, మండల స్వాములు, గూడూరు మల్లారెడ్డి, లాకావత్ అమ్ము రామావత్, లక్ష్మణ్ నాయక్, రామావత్ శ్రీనివాస్, రామావత్ సురేష్, రామవత్ రమేష్, రామవత్ లక్ష్మణ్, రామవత్ పాండు, రామావత్ రవి, మండల దేవేందర్, మండల సాయి, మండల దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న బాల బాలికల జట్లు


ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) డిసెంబర్ 25 నుంచి 28 వరకు కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలకు పాల్గొనుటకు యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ జట్లు ఆలేరు నుంచి బయలుదేరినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు.ఈ సందరరేగా సీనియర్ జర్నలిస్టు ఎర్ర జాన్సన్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు.అలాగే కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ ఫిజికల్ డైరెక్టర్ విజయ,రమేష్ రెడ్డి,క్రికెటర్ ఖాదర్ బాషా,యూత్ ఆర్గనైజర్ పూల కళ్యాణ్,ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు దళపతి,పారానంది రాహుల్ తేజ,ఈశ్వర్,చింతకాయల అనిల్,తేజ,వ్యాయామ ఉపాధ్యాయులు సాత్విక, కోచ్



ఎస్.రాకేష్,మరాటి లింగస్వామి,దారా కరుణాకర్,కానుగు రాము గౌడ్,జట్టు కెప్టెన్ పూల చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శ్రీలత

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం):- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సాయ శక్తులా కృషి చేస్తానని గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శ్రీలత అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ శాఖ సమావేశంలో గ్రామానికి చెందిన ఆకుల శ్రీలతను గ్రామ శాఖ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి రాసునూరి యాదగిరి, ఉపాధ్యక్షులు సిరిపంగి నాగేష్, కోట భాను ప్రకాష్, ముక్కర రాంబాబు, సహాయ కార్యదర్శి రేవెల్లి రాజు, కోశాధికారి కోట వినోద్ కుమార్ కార్యవర్గ సభ్యులు రాసునూరి మహేష్, కోట వాసు, సిద్ధగొని నరేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మదర్ డెయిరీ చైర్మన్,ఎండి,బోర్డు డైరెక్టర్లు వెంటనే రాజీనామా చేయాలి:ఎంఏ. ఇక్బాల్

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) పాల బిల్లుల చెల్లింపుల విషయంలో పూర్తిగా విఫలమైన మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,ఎండి మరియు బోర్డు డైరెక్టర్లు బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎంఏ.ఇక్బాల్ డిమాండ్ చేశారు.ఆలేరు మదర్ డెయిరీ కేంద్రంలో వివిధ గ్రామాల పాల సంఘం చైర్మన్లు



చేపట్టిన ధర్నాకు సిపిఎం పార్టీ సంపూర సంఘీభావం తెలిపింది.ఈ సందరరేగా వివిధ గ్రామాల పాల సంఘాల చైర్మన్లు మదర్ డెయిరీ పాల ట్యాంకర్‌ను అడ్డుకొని,ట్యాంకర్ ఎదుట భారీగా ఆందోళన చేపట్టారు.ఈ సందరరేగా ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ పాలు సరఫరా చేసిన రైతులకు నెలల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాడి రైతులు తమ జీవనాధారంగా పాలపై ఆధారపడుతున్నప్పటికీ, చైర్మన్,ఎండి ల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల అంతర్గత కొమ్ములాటల కారణంగా మదర్ డెయిరీని మూతపడేయాలనే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు వెంటనే జోక్యం చేసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం నెయ్యి కాంట్రాక్టును మళ్లీ మదర్ డెయిరీకి అప్పగించాలని డిమాండ్ చేశారు.మదర్ డెయిరీ సంస్థ తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయినా,ఇప్పటివరకు సంస్థ లాభనష్టాలపై ఎండీ స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు.ఇకనైనా ప్రస్తుత ఎండి ను తొలగించి,ఐ.ఏ.ఎస్ అధికారిని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాల బిల్లుల చెల్లింపుల కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎంఏ.ఇక్బాల్ స్పష్టం చేశారు.

# ఆలేరు పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలోని 1వ వార్డులో గల జియోను ప్రార్థన మందిరం మరియు బెస్త మను ప్రార్థన మందిరంల్లో శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ సందరరేగా శాంతి,ప్రేమ,సౌభ్రాత ృత్వ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ప్రార్థన మందిరాల్లో ప్రత్యేకంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అన్ని మతాలు,వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలన్న సందేశాన్ని ఈ వేడుక ద్వారా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవత్వం,ప్రేమ,సేవాభావానికి ప్రతీక అని



పేర్కొన్నారు. నవ సమాజంలో శాంతి,సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో యూత్ అసోసియేషన్ సభ్యులు తాడెం యాదగిరి,కందుల వంశీ,మద్దెల శ్రవణ్,నౌండ్ల గౌతమ్,రామ రావు,బొడ్డు తరుణ్,సామల సాయి,గ్యార నిఖిల్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.

## ఏకగ్రీవ సర్పంచి ధర్మ నాయక్ ను సన్మానించిన రాత్లావత్ నారాయణ నాయక్



డిండి డిసెంబర్ 25 నిజంచెపుతాం: డిండి మండలంలోని గదరాల తండా గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ధర్మనాయక్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన రాత్లావత్ నారాయణ నాయక్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ ప్రజల ఆశీస్సులు పొందాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గదరాల తండా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కుల కోసం సాగిన చారిత్రక ఘట్టం మనుస్మృతి దహనం : పెరుమాళ్ల ప్రమోద్ కుమార్





**- మునుగోడులో మనుస్మృతి ప్రతుల దహనం**
**- ఒక కులం కోసం పోరాటం కాదు విలువలపై పోరాటం**
**- అణచివేతపై అంబేద్కర్ ఎక్కుపెట్టిన మేధోపరమైన విప్లవాస్త్రం**
**- మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో వేలాది మంది అనుచరుల సాక్షిగా దహనం**

మునుగోడు డిసెంబర్ 25 (నిజం న్యూస్): వేళ ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న వర్గాల ఆత్మగౌరవ ప్రత్యేక మనుస్మృతి దహనం అని మాలమహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు అన్నారు..మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మనుస్మృతి ప్రతులను మాలమహానాడు ఆధ్వర్యములో దహనం చేశారు..మాలమహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు మాట్లాడుతూ...మానవ హక్కుల కోసం సాగిన ఒక చారిత్రాత్మక ధిక్కారస్వరం ,చెరువు నీటిని అంటరాని వారు తాగే హక్కు కోసం అంబేద్కర్ సత్యాగ్రహం చేశారన్నారు.మనుషులు తాగే నీటిని జంతువులు తాగొచ్చు కానీ తోటి మనుషులు తాగితే అపవిత్రం అవుతుందనే అవమానియా ఆలోచన వెనుక మూలాలను అంబేద్కర్ అన్వేషించారనీ గుర్తుకు తెచ్చారు.ఆ వివక్షకు మూలమే మనుస్మృతి అని గుర్తించారు మనుస్మృతిలోని అవమానియా సూత్రాలు ఎలా అడ్డుపడుతున్నాయో ప్రజలకు ఆనాడు వివరించారు.
మనుస్మృతి భారత రాజ్యాంగ రచనకు పునాది అని చెప్పవచ్చు.ఇది ఒక చారిత్రక ఘట్టం కాదు నిరంతర ప్రక్రియ అన్నారు.బొల్లు సైదులు,బెల్లం శివయ్య, బొల్లు రామలింగయ్య,వడ్డేపల్లి దుర్గా ప్రసాద్, బొల్లు పరమేష్,బసనగర రాములు, పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్,,ముచ్చపోతుల భరత్, బేరే అశోక్,గాలి జీవన్,సైదులు గ్రామస్థులు పాల్గొన్నారు...

## గీతాంజలి హై స్కూల్లో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు





మహబూబాబాద్, డిసెంబర్, 25,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి హై స్కూల్లో సోమవారం ప్రీ%--%క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందమైన వేషధారణలో, సాంటా క్లాజ్ గెటప్‌లతో మిఠాయిలు పంచుతూ అందరినీ ఎంతో అలరించారు. విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులు ఒకరికొకరు క్రిస్మస్ బహుమతులు ఇచ్చుకుంటూ విద్యా రంగంలో ప్రత్యేకతను చాటారు. అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, నేటి సమాజంలో అందరూ కలిసి పనిచేసినప్పుడే దేశానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక శర్కార్, మమతతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రముఖ ప్రార్థనా మందిరాలను సందర్శించి..ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





రామగుండం డిసెంబర్ 25, (నిజం న్యూస్) గోదావరిఖనిలోని,మరియు ఎన్టిపిసి గౌతమి నగర్‌లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చిలకు విచ్చేసిన ఎమ్మెల్యే.అక్కడ నిర్వహించిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని,యేసుక్రీస్తు బోధించిన ప్రేమ,క్షమ,త్యాగం మరియు మానవత్వ విలువలు సమాజంలో..మరింత విస్తరించాలని ప్రార్థించారు.ప్రార్థన అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి, సోదరభావం,ప్రేమ సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు.యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా..ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని,కష్టాలు,బాధలు దూరమై అందరికీ ఆనందం,ఆరోగ్యం, శాంతి,సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా..ఆయన క్రైస్తవ సోదరులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,అన్ని మతాలు సమానమే అన్న భావనతో..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.మత సామరస్యాన్ని కాపాడుకుంటూ, సమాజంలో ఐక్యత, సహనం,పరస్పర గౌరవం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.రామగుండం నియోజకవర్గంలో అన్ని మతాల పండుగలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని,ఇది మన ప్రాంతంలోని,సాంస్కృతిక వైవిధ్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా..సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, సమాజానికి మరింత మేలు జరుగుతుందని, పేదలు,అనాథలు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం నిజమైన పండుగ భావనని ఆయన పేర్కొన్నారు.చర్చిల ప్రతినిధులు, పాస్టర్లు ఎమ్మెల్యే పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ,క్రిస్మస్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఇలా అన్ని వర్గాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో..పాల్గొనడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..స్థానిక నాయకులు,క్రైస్తవ సంఘాల పెద్దలు,చర్చి సభ్యులు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్రిస్మస్ క్యారల్స్,ప్రత్యేక ప్రార్థనలు,సందేశాలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.మొత్తంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో శాంతి,ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## పేద క్రైస్తవ కుటుంబాలకు రైస్ బ్యాగ్ లు పంపిణీ...





**- ప్రపంచ శాంతి,ప్రేమ కు ఏసుక్రీస్తు భోదనలు ఆదర్శం.. విహెచ్ఆర్**
**- క్రైస్తవ కుటుంబాలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ**

రామగుండం డిసెంబర్ 25, (నిజం న్యూస్)రామగుండం ప్రజలు అబధ్రతలో ఉన్నారు.ప్రజలు సంఘటితమైతేనే..కాలుష్యం అంతం...సుభీక్ష రామగుండం నా..లక్ష్యం వ్యాల్ల హరీష్ రెడ్డి.క్రిస్మస్ డే సందర్భంగా.. గోదావరిఖని లోని,కల్వరి సువార్త సంఘం ఆధ్వర్యంలో..గురువారం నిర్వహించిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేళ్ళ హరీష్ రెడ్డి పాల్గొని క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫాస్టర్ జీవరత్నం తో కలిసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.30మంది పేద క్రైస్తవ కుటుంబాలకు 25కిలోల రైస్ బ్యాగ్ లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ..క్రైస్తవ సోదరులు అంటే కెసిఆర్ గారికి అమితమైన ప్రేమ అని అన్నారు కెసిఆర్ పాలనలో క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారని గుర్తు చేశారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాలికి శాంతి,ప్రేమా, సేవాగుణం నేర్పించాయని పేర్కొన్నారు.రామగుండం ప్రజలు అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారు.ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని, అధికారులు,పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలు పాటిస్తున్నారని అన్నారు.పేద ప్రజల ఇండ్లు కూల్చడమే ప్రజా పాలననా అని ప్రశ్నించారు.ప్రస్తుతం రామగుండం దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుతుందని కాలుష్యాన్ని తరిమికొట్టి ఆరోగ్య సేవ గుణం గల రామగుండంగా.. తీర్చిదిద్దేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ ప్రాంత ప్రజల సంక్షేమం,చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా హరీష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,పోలాడి శ్రీనివాస్ రావు,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష , నడిపల్లి సాయి,సిగిరి రాము,కొండా సురేష్, పొయిల రవి,అనిల్, కే. రాములు,అల్లి గణేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినిలకు కంటి పరీక్షలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 25: తెలంగాణ ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్య శాఖవారి ఆధ్వర్యంలో డీ ఎమ్ %ఉ% హెచ్ ఓ డా.మధుసూదన్ ఆదేశాలమేరకు భూపాలపల్లి జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దృష్టి లోపాన్ని నివారించడానికి అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు ట్రైబల్ హాస్టల్స్, బీసీ హాస్టల్స్, సోషల్ వెలేంర్ హాస్టల్స్, కేంద్రీయ విశ్వ విద్యాలయాలు మరియు మైనారిటీ పాఠశాలల్లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ రోజు మహదేవపూర్ మండలంలోని ట్రైబల్ వెలేంర్ గర్ల్ హాస్టల్లో సుమారు 140 మంది విద్యార్థినులకు కంటి వైద్యులు కొండా రామూర్తి గారు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 8 మంది విద్యార్థినులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి, అవసరం ఉన్నవారికి కంటి అద్దాల కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ బీ ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డా. దీప్తి, ఏ ఎన్ ఎమ్ సునీత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళను కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**- ప్రాణదాతలకు వందనాలు**



రామగుండం డిసెంబర్ 25,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో.. బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన 40 సంవత్సరాల ఒక మహిళలకు గత కొంతకాలంగా అండాశయంలో గడ్డలతో బాధపడుతూ ఉంది.అయితే సదరు మహిళ ట్రీట్మెంట్ కోసం పెద్దపల్లి ఏ సి పి శ్రీ గజ్జి కృష మానవతా దృక్పథంతో,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ని కలిసి, మన ప్రభుత్వ ఆసుపత్రిలో సదరు మహిళకు ట్రీట్మెంట్ ఇవ్వాలని కోరడం జరిగింది.వెంటనే ఆ మహిళను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో.. అడ్మిట్ చేసుకోవడం జరిగింది.కానీ ఇదివరకు ఈమెకు 4 పెద్ద ఆపరేషన్లు జరిగాయి.దీని వల్ల చేయబోయే ఆపరేషన్ క్లిష్ట తరంగ ఉంటుంది. కావునసదరు పేషెంట్ కి ఈ రోజు అన్ని జాగ్రత్తలు తీసుకొని,డాక్టర్ అనసూయ, గైనకాలజిస్ట్ మరియు డా శ్రీధర్ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించి,ఆ గడ్డలను తొలంగించడ జరిగింది. ఇట్టి సర్జరీలో పాల్గొన్న, వైద్యుల బృందం డాక్టర్ అనసూయ మరియు డాక్టర్ రామం లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో.. అన్ని రకాల క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. కావున ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన

మహబూబాబాద్, డిసెంబర్, 25,జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో నెలకొన్న సామాజిక అసమానతలకు ప్రధాన కారణం మనుస్మృతి %--% మనువాద సిద్ధాంతమే అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మనుస్మృతి అశాస్త్రీయమైనదని, అనాగరికమైన ఆలోచనలతో వేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించిందని అన్నారు 1925 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది దళిత%--%బహుజనులతో కలిసి మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ సూార్తితోనే నేటి ఉద్యమాలు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశంలో మెజారిటీ ప్రజలకు సహజసిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి, దోపిడీ వ్యవస్థను రక్షించడానికి బ్రాహ్మణీయ మనువాద శక్తులు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. మనువాదం దోపిడీ వ్యవస్థను కాపాడేందుకే పుట్టిందని స్పష్టంగా చెప్పారు బీజేపీ%--%ఆర్ఎస్ఎస్ దేశానికి ప్రమాదకరం అని పేర్కొంటూ, అవి అగ్రకుల సంపన్న వర్గాల ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 1950లో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం మనువాద మూలాలపై దాడి చేసే శక్తిని కలిగి ఉందని, రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమలయ్యాయని, దాని వల్ల అనేక సామాజిక వర్గాలు కొంతమేర ప్రయోజనాలు పొందాయని వివరించారు ఆ కొద్ది వెసులుబాటును కూడా అగ్రకుల సంపన్న వర్గాలు, వారి రాజకీయ ప్రతినిధులైన బీజేపీ%--%ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ శక్తులు భరించలేకపోతున్నాయని అన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా అనేక సామాజిక సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, రాజ్యాంగ పరిరక్షకులు నడుం బిగించి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగ అమలు కోసం ప్రజలంతా భాగస్వాములై ముందుకు రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రీస్తు జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణి

**- 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా.**

బయ్యారం:డిసెంబర్.25.(నిజం చెపుతాం)బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీలో అగస్టీన్ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో రైతు వేదికలో జరిగిన జీజస్ హెూమ్ పర్షియన్ మినిస్ట్రీస్ సంఘంలో క్రీస్తు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బయ్యారం ఎస్సై తిరుపతి,5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా పాల్గొని ప్రజలందరికి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు.చలికాలం ద ృష్టిలో ఉంచుకొని నిరుపేదలకు కత్తి రమేష్ రాజా తండ్రి కత్తి సత్యం జ్ఞాపకార్థం కాలనిలోని నిరుపేదలకు,వ ృద్ధులకు క్రిస్మస్ పండుగ సందరరేగా దుప్పట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం,హెచ్. రమేష్,సోమరపు రవి,నెమలి రఘు,కందిపాటి



నాగరాజు,ప్రజా ప్రతినిధులు,అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండా సర్పంచ్,ఉపసర్పంచ్..

**-బొల్లి జయంతి వెంకటకృష,గుంజ వీరస్వామి.**

బయ్యారం:డిసెంబర్.25.(నిజం చెపుతాం)జగ్గుతండ పంచాయతీ పరిధిలో వివిధ క్రైస్తవ సంఘాల బోధకులు వెంకటరెడ్డి,జాన్ పాల్,ఖండవెల్లి ఏలియా దైవ సంబోధకులుగా ఉన్న ప్రార్థన మందిరాలలో గురువారం క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటక ృష ,,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పాల్గొని గ్రామపంచాయతీ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..తదనంతరం పాస్టర్ల దీవెనలు తీసుకున్నారు..ఈ కార్యక్రమంలో జగ్గుతండా పంచాయితీ ఒకటో వార్డ్ మెంబర్ సావిత్రి,రెండో వార్డ్ మెంబర్ యాకేష్,నాలుగో వార్డ్ మెంబర్ పావని,ఏడో వార్డ్ మెంబర్ దుర్గారావు, తమ్మిశెట్టి రామదాసు,



తునికిపాటి నాగేంద్ర చారి,ఎలగోటి సునీల్ యాదవ్,వాసం అనిల్,వట్టం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల నుంచి శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం

**- బరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల డిసెంబర్ 25, (నిజం చెపుతాం)జడ్చర్ల ప్రజల ఆయురారోగ్యాల కోసం అయ్యప్ప స్వామిని ప్రార్థించిన ఎమ్మెల్యేఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం నియోజకవర్గం నుంచి ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు శబరిమల దేవస్థాన ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా శాసనసభ్యులు జనం పల్లి అనిరుధ్ రెడ్డికి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచకుల రాజేష్ రెడ్డికి ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం తెలియజేశారు.అనంతరం శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి గారు, జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప



స్వామిని మనసూర్తిగా ప్రార్థించారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం సేవ చేయడానికి దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, యాత్రికులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీవాజపేయి జన్మదిన వేడుకలు


జడ్చర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం) గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణ%శీ% పార్టీ కార్యాలయంలో దేశ మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి జన్మదిన%శీ% సందరరేగా ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళు లర్పించడం జరిగింది. దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు వాజ్ పాయ్ అధికారంలో ఉన్నప్పుడు పాకిస్తాన్ తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించడంలో ఆయన కీలక పాత్ర వహించారు. అలాగే భారతీయ జనతా పార్టీని పార్లమెంటులో రెండు స్థానాల నుండి ఈరోజు దేశం మొత్తంలో బిజెపి అధికారంలోకీ రావడానికి ఆయన చాలా క ృషి చేశారు. ఆయన చేసిన సేవలను రాబోయే తరాలకు వివరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మండల



ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, గౌరీ శంకర్, శివా రెడ్డి, గొల్లపల్లి నవీన్, ఈశ్వర్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

జడ్చర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం) అయ్యప్ప మండల దీక్షలో భాగంగా చిలుకూరి సురేష్ స్వామి నారికేలి పడిపూజ ఘనంగా నిర్వహించారు దాచ చంద్రయ్య గురుస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొని అయ్యప్ప కీర్తనలు పాడుతూ ఉ త్సాహంగా పడిపూజ ఘనంగా నిర్వహించారు



# బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దహనం

జడ్చర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం) ఇటీవల బంగ్లాదేశ్ లో మన భారతీయులను రకరకాలుగా చిత్రహింసలకు గురి చేస్తు మాన భంగాలు, హత్యలు, సజీవంగా చెట్లకు ఉరితీయడం లాంటి హింసా త్మక సంఘటనలుచేస్తు హిందూవు లపై దౌర్జన్యాలు, మాన భంగాలు చేస్తున్నందుకు నిరసనగా బంగ్లాదేశ్ పతాక్కాన్ని ఆదేశపు దిష్టిబొమ్మను గురువారం,దహనం చేయడం జరి గింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్య క్షులు యంబి బాలక ృష , విశ్వహిం దూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జగ్పాల్ రెడ్డి, క్రిష మూర్తి ఆచారి మండల విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు, అనితమ్మ పరిషత్ ఉపా ధ్యక్షులు, బిజెపి మండల నాయకు ర్రాలు



కొమరవెల్లి అంజనమ్మ, క్రిష , రవి, లవకుమార్,విజయ కుమార్, బక్కరాజు.తదితరులు పాల్గొన్నా రు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

రామగుండం డిసెంబర్ 25,( నిజం న్యూస్) రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివ ృద్ధి పనులకు ఆకర్షితులై,అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు క ృష వేణి శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన పలువురు వార్డు సభ్యులతో పాటు,అంతర్గాం గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు..వందమంది యువకులు మహిళలతో పాటు,బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలోని లంబాడి తండా గ్రామానికి చెందిన సుమారు..30 మంది యువకులు బుధవారం రాత్రి అంతర్గాం టి టి ఎస్ లో కుర్ర క ృష వేణి శ్రీనివాస్ నివాసంలో.. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా, పాల్గొని వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరిలో శంకర్ రెడ్డి,తిరుపతి నాయక్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో..అంతర్గాం మండలంలోని నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల సర్పంచులు మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో.. పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు

జడ్చర్ల డిసెంబర్ 25, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలో గల బేతని యం.బి.చర్చ్ నందు నేడు సెమీ క్రిస్మస్ వేడుకల సందరరేగా నంద్యాల ప్రాంతం నుండి విచ్చేసిన డాక్టర్ నేగల జాషువా గారు వాక్య సందేశం ఇస్తూ నిజమైన క్రిస్మస్ అంటే మన జీవితాలు నీతి నిజాయతీగా ఉంటూ మన జీవితాలు ఎప్పుడు మందుతున్న వారిగా ఒకరిని ప్రకాశించే వారిగా ఉండాలని , దేవునికి అనుకొని ఉంటేనే మనకు శాంతి, సమాధానం కలిగి ఉంటే అదే నిజమైన క్రిస్మస్ అని పలికారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ. కె. విలియం బూత్ , సంఘ అధ్యక్షులు పిలమోన్, పెద్దలు:లూథర్, లాజర్ , ఐజాక్ , స్టీవెన్ రాజ్, ప్రీతమ్ ,యూత్ చైర్మన్ సుస్మిత్, వైస్ చైర్మన్ చెర్రీ గడ్డం, కార్యదర్శి బన్నీ రాజ్, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి సందీప్ గడ్డం, కమిటీ సభ్యులు: ప్రవీణ్, క్రాంతి, సన్నీ, డేవిడ్, కర , చిన్ను



, క్రిస్టీ, వినోద్, సండే స్కూల్ విభాగం మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సమస్య నా సమస్య అంటూ..సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే



**- వేకువజామునే ప్రజలను కలిసిన రామగుండం శాసనసభ్యులు..**
**- భవిష్యత్తుపై ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే...**



రామగుండం డిసెంబర్ 25, (నిజం న్యూస్)రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని,తిలక్ నగర్ 55వ, డివిజన్ తో పాటు పలు డివిజన్ లో శుక్రవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు.బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి, భవిష్యత్తుపై భరోసా కల్పించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో.. ఇంటింటికి,గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని తిలక్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ..ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా శాసనసభ్యులు మాట్లాడుతూ...మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు.అనంతరం వాటిని పరిష్కరించే దిశగా క ృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు, ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ,రోడ్లు,స్ట్రీట్ లైట్స్,మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివ ృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన ద ృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు.అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు కార్యకర్తలు,అనుచరులు ఉన్నారు.

# క్రిస్మస్ కాంతుల్లో ప్రజల మధ్య పాయం వెంకటేశ్వర్లు - ప్రేమే మార్గం, సేవే ధర్మం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- పునీత పౌలు దేవాలయం చర్చి ఫాదర్ ప్రభాకర్ రెడ్డి మేడిది కిషోర్ మహేశ్వరి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం,): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మణుగూరు మండలం అశోక్ నగర్‌లోని సి.ఎస్.ఐ ఎస్టి జాన్సన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందరరేగా చర్చిలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రతి మనిషిలో ప్రేమ, మానవత్వం, క్షమాభిక్షలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. మతాలకతీతంగా మానవ విలువలే సమాజానికి పునాదిగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.“నమ్మకం ఉన్న చోట జీవన ప్రయాణం సులువవుతుంది.హ ృదయం సేవలో ఉన్నప్పుడు ప్రజల భవిష్యత్తు వెలుగుతుంది”అని పాయం వెంకటేశ్వర్లు సందేశమిచ్చారు.క్రిస్మస్ పర్వదినం మనందరికీ ప్రేమను పంచే ధైర్యాన్ని, ప్రజలకు అండగా నిలిచే మనసును, సేవను ఆచరణలో పెట్టే ప్రేరణను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగ శాంతి, సౌభ్రాత ృత్వం, సమానత్వాన్ని మరింత బలపరచాలని అన్నారు.అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో“ప్రతి అడుగు ప్రజలతో %--% ప్రతి మాట అభివ ృద్ధికై”అనే సంకల్పంతో నిరంతరం ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా పునీత పౌలు దేవాలయం చర్చి ఫాదర్ ప్రభాకర్ రెడ్డి మేడిది కిషోర్ మహేశ్వరి క్రిస్టమస్ సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు







ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సింగారం మేజర్ గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సంఘ పెద్దలు, విశ్వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.